# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 83, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం -10 - జూన్ - 2025


## ఇప్పటికీ వారిలో మార్పు లేదు... ఇక ఊరుకోను: మంత్రి నారా లోకేశ్

నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్న నారా లోకేశ్

ఆర్థిక సమస్యలున్నా సంక్షేమ కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదిలేదని వెల్లడి

సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతామని వ్యాఖ్యలు

పార్వతీపురం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్



అమరావతి,: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరం ఒక కుటుంబం. కోటిమంది సభ్యులున్న కుటుంబం... కొన్నిసార్లు అనుకున్నవన్నీ జరగకపోవచ్చు... నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. పార్వతీపురం సమీపంలోని చినబొండపల్లిలో టీడీపీ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ.... "ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పు కన్పించడం లేదు, ఈ విషయాన్ని సీరియస్ గా మిగతా..2లో

## మహిళలు నిరసన తెలుపుతుంటే 'సంకరజాతి' అంటారా?



2

మహిళలను కించపరిచేలా వైసీపీ నేతలు, సాక్షి జర్నలిస్టుల వ్యాఖ్యలపై లోకేశ్ స్పందన

నిరసన తెలిపిన మహిళలను "సంకరజాతి" అనడంపై తీవ్ర ఆగ్రహం

"తలపండిన" సాక్షి జర్నలిస్టులు మహిళలను "వేశ్యలు" అన్నారని ఆరోపణ

మహిళల జోలికి వస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని లోకేశ్ హెచ్చరిక

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్ రావు



2

అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన ప్రభాకర్ రావు

సిట్ విచారణకు హాజరు

ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్ రావు

సుప్రీంకోర్టు ఆదేశాలతో దర్యాప్తునకు సహకారం

## పిఠాపురంలో నిరుద్యోగులకు పవన్ కల్యాణ్ గుడ్ న్యూస్ ..




2లో

ప్రతి మూడు నెలలకు ఒకసారి పిఠాపురంలో ఉద్యోగమేళ నిర్వహిస్తామన్న పవన్ కల్యాణ్

325 మంది ఎలక్ట్రీషియన్లకు సేఫ్టీ కిట్లను అందజేసిన పవన్ కల్యాణ్

ఎలక్ట్రీషియన్లు కచ్చితంగా రక్షణ పరికరాలు వాడాలని సూచించిన పవన్

## ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం.. ఒకేసారి 479 డ్రోన్లతో దాడి!



2

ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రత పెరుగుదల


మూడేళ్ల యుద్ధంలో ఎన్నడూ లేనంతగా 479 డ్రోన్లు, 20 క్షిపణులతో దాడి

మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రాంతాలే లక్ష్యంగా దాడులు

277 డ్రోన్లు, 19 క్షిపణులను కూల్చేశామన్న ఉక్రెయిన్ వాయుసేన

## అదానీ పోర్టుకు ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ నౌక

విళింజం పోర్టుకు చేరుకున్న ఎంఎస్‌సీ ఐరీనా



2

24,346 టీఈయూల భారీ సామర్థ్యంతో రికార్డు సృష్టించిన నౌక

నేటి వరకు అదానీ పోర్టులోనే నౌక

ఆసియా-యూరప్ వాణిజ్య మార్గాల్లో ఈ నౌకది కీలక పాత్ర

## కొమ్మినేని అరెస్ట్ పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర

- జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ అరెస్టును ఖండించిన సజ్జల రామకృష్ణారెడ్డి
- ఇదంతా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజ్డ్ కుట్ర అని తీవ్ర ఆరోపణ
- టీవీ చర్చలో ఓ విశ్లేషకుడి వ్యాఖ్యతో వివాదం మొదలైందని వెల్లడి
- సాక్షి మీడియా, వైసీపీ క్షమాపణ చెప్పినా టీడీపీ వదల్లేదని వ్యాఖ్య
- లోకేశ్ ట్వీట్ తర్వాతే కుట్రపై అనుమానం



బలపడిందని సజ్జల వెల్లడి

అమరావతి,: సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ అనుబంధ ప్రచార సంస్థలు పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర అని ఆయన ఆరోపించారు. ఈ నెల 6వ తేదీ ఉదయం ఒక టీవీ చర్చా కార్యక్రమంలో జరిగిన చిన్న సంఘటనను అడ్డం పెట్టుకుని, మూడు రోజులుగా రాద్ధాంతం చేసి, దాని పరాకాష్ఠగా కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్ట్ చేయించారని సజ్జల ఆరోపించారు. ఈ నెల 6వ తేదీ ఉదయం సాక్షి ఛానల్‌లో జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలే ఈ వివాదానికి మూలమని సజ్జల మిగతా..2లో

## తొలిసారి ఎమ్మెల్యే.. తొలిసారే మంత్రి..

- వ్యవసాయ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి..
- కుటుంబంలో అందరూ విద్యావంతులే..
- తొలిసారి ఎమ్మెల్యే.. తొలిసారే అమాత్యగిరి
- గతంలో ఎల్లారెడ్డి, పి.చంద్రశేఖర్, పులి వీరన్న, చిత్తరంజన్‌దాస్, శ్రీనివాసరావుకు అవకాశం
- బీసీ వర్గాలతో పాటు ఉమ్మడి పాలమూరు కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు



మహబూబ్‌నగర్: రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో మరో పాలమూరు వాసికి చోటు దక్కింది. వ్యవసాయ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి.. అంచెలంచెలుగా ఎదిగిన మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని అమాత్య పదవి వరించింది. ఈ మేరకు హైదరాబాద్ రాజ్‌భవన్‌లో ఆదివారం ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు మంత్రి పదవి రావడంతో బీసీ సంఘాలతో పాటు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ పరిధిలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్నారు. తాజాగా వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కడం పాలమూరుకు వరమని ఆ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

తొలిసారి ఎమ్మెల్యే.. తొలిసారే మంత్రి..

2023 ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వాకిటి శ్రీహరి కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి పోటీచేసి గెలుపొందారు. తొలిసారి ఎమ్మెల్యే అయిన ఆయన.. వెంటనే మంత్రి మిగతా..2లో

## కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్ రావు



- కాళేశ్వరంపై 40 నిమిషాల పాటు హరీశ్ రావు విచారణ.. సీడబ్ల్యూసీ వల్లే డిజైన్ మార్చినట్లు వెల్లడి
- సుమారు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్
- ప్రాజెక్టు రీడిజైన్‌కు గల కారణాలను వివరించిన హరీశ్
- తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేకపోవడం, మహారాష్ట్ర అభ్యంతరాలే ప్రధాన కారణాలని వెల్లడి

హైదరాబాద్, : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు నేడు హాజరయ్యారు. సుమారు 40 నిమిషాల పాటు సాగిన ఈ విచారణలో ప్రాజెక్టు

## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ. 182 కోట్ల జీరో టిక్కెట్లు జారీ -మల్లు భట్టివిక్రమార్క



2

- తెలంగాణలో మహిళలకు రూ. 182 కోట్ల విలువైన జీరో టికెట్లు జారీ
- మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రూ. 6,088 కోట్లు చెల్లించిన ప్రభుత్వం
- సూర్యాపేట ఆర్టీసీ డిపోలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి

## కొమ్మినేని అరెస్ట్‌పై వైఎస్ జగన్ స్పందన

- ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్న మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి
- టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు
- కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారికాదు



తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం (జూన్9న) ఉదయం హైదరాబాద్ తన నివాసంలో ఉన్న సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుని ఏపీ ప్రభుత్వం అక్రమంగా మిగతా..2లో


### పిఠాపురంలో నిరుద్యోగులకు

# పవన్ కల్యాణ్ గుడ్ న్యూస్ ..

**అమరావతి,:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ యువతకు శుభవార్త తెలిపారు. పిఠాపురంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉద్యోగ మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురానికి చెందిన 325 మంది ప్రైవేటు ఎలక్ట్రీషియన్లతో నిన్న ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. విద్యుత్ పనులు చేసే సమయంలో ఎలక్ట్రీషియన్లు తప్పనిసరిగా రక్షణ పరికరాలు వాడాలని సూచించారు. మల్లం గ్రామంలో దళిత సామాజికవర్గానికి చెందిన పల్లపు సురేశ్ అనే ఎలక్ట్రీషియన్ విద్యుదాఘాతానికి గురై మృతి చెందడం తనను కలచివేసిందన్నారు. ఈ ఘటన గ్రామంలో స్పర్థలకు దారితీసిందని, రాజకీయ లబ్ధి కోసం ఆలోచించేవారు ఇలాంటి గొడవలను పెద్దవి చేస్తారన్నారు. తాము మాత్రం సమస్యలను ఎలా పరిష్కరించాలో ఆలోచిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని దారి మళ్లించారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేసే కార్యక్రమాలను పునరుద్ధరిస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మినేని అరెస్ట్ పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర

మొదటి పేజి తరువాయి



విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలే ఈ వివాదానికి మూలమని సజ్జల తెలిపారు. ఆ విశ్లేషకుడు "అమరావతి చుట్టుపక్కల" అంటూ ప్రస్తావించినప్పుడు, కార్యక్రమ మోడరేటర్‌గా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు జోక్యం చేసుకుని, "అవన్నీ ఎందుకులేండి, ఆ పేరు చెబితే దైవదూషణలా భావిస్తారు, జాగ్రత్తగా ఉండండి" అని వారించినట్లు సజ్జల గుర్తుచేశారు. ఆ వ్యాఖ్య అక్కడితో ముగిసిపోయిందని, దానిని ఛానల్ గానీ, పత్రిక గానీ పునరావృతం చేయలేదని, కృష్ణంరాజు గానీ, కొమ్మినేని గానీ ఆ తర్వాత ఆ అంశంపై ఎక్కడా మాట్లాడలేదని ఆయన అన్నారు. అయితే, 7వ తేదీ ఉదయం నుంచి తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీకి చెందిన మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లు ఈ అంశాన్ని పట్టుకుని దుష్ప్రచారం మొదలుపెట్టాయని సజ్జల ఆరోపించారు. చంద్రబాబు కుమారుడు లోకేశ్ అదేరోజు మధ్యాహ్నం 3 లేదా 3:30 గంటలకు ట్వీట్ చేసిన తర్వాత, ఇదంతా ఒక ఆర్గనైజ్డ్ వ్యవహారంలా జరుగుతోందన్న అనుమానం తమకు కలిగిందని ఆయన పేర్కొన్నారు. "సాక్షి మీడియా జగన్ కుటుంబానికి చెందింది కాబట్టి, వారిపై వ్యక్తిగత దాడులు మొదలుపెట్టారు. ఛానల్ ఉద్దేశం ఇది కాదని, ఎడిటర్ ఉద్దేశం కాదని, కొమ్మినేని గారి ఉద్దేశం కూడా కాదని, చివరకు ఆ విశ్లేషకుడు కూడా ఆ వ్యాఖ్యను ఉద్దేశపూర్వకంగా పొడిగించలేదు" అని సజ్జల వివరించారు. సాక్షి మీడియా ఈ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని, ఇలాంటి వాటిని ప్రోత్సహించబోమని, ఖండిస్తున్నామని ప్రకటన చేసిందని, విశ్లేషకుడు కృష్ణంరాజు కూడా తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారని తెలిపారు. వైసీపీ కూడా పార్టీపరంగా దీనిని ఖండించిందని, ఇలాంటి వాటికి ఆస్కారం ఇవ్వకూడదని స్పష్టం చేసిందని అన్నారు. తమ హయాంలో ఏబీఎన్, టీవీ5 వంటి ఛానళ్లలో జగన్ పైనా, వైసీపీ నేతలపైనా వందలకొద్దీ చర్చల్లో దుర్భాషలాడారని, వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని, తాము అధికారంలో ఉన్నప్పుడు వాటిని పట్టించుకోలేదని సజ్జల అన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలనే ఉద్దేశంతోనే వాటిని వదిలేశామని, కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం లేని సమస్యలను సృష్టించి, అసలు విషయాలను పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. "ఇది చంద్రబాబు గారికి పాత అలవాటే. బలహీనులు, అసమర్థులు, పిరికివాళ్లు, సత్తా లేనివాళ్లు మాత్రమే ఇలాంటి చర్యలకు పాల్పడతారు" అని సజ్జల వ్యాఖ్యానించారు. 7వ తేదీ నుంచి ఫిర్యాదులు మొదలుపెట్టి, 8వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, దిష్టిబొమ్మల దగ్ధం, సాక్షి ఆఫీసులపై దాడులకు యత్నించడం వంటి చర్యలతో అరాచకం సృష్టించారని సజ్జల ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారం అధికార పార్టీ ఆధ్వర్యంలోనే నడుస్తోందని ఆయన అన్నారు. కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు ఈ కుట్రలో భాగమేనని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

# ఇప్పటికీ వారిలో మార్పు లేదు... ఇక ఊరుకోను: మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

"ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పు కన్పించడం లేదు, ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంటా, ఇక ఊరుకునేది లేదు... ఉద్దేశపూర్వకంగా టిడిపి కేడర్ ను ఇబ్బంది పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తా" అని స్పష్టం చేశారు. యువగళం పాదయాత్ర చేసినపుడు మీ ప్రాంతానికి రాలేకపోయా, విశాఖ వరకు వచ్చి ఆగిపోయాను. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రగా రావాలని భావించా, బాబుగారి అరెస్టు వల్ల ఆపాల్సి వచ్చింది. శంఖారావం కార్యక్రమంలో మీవద్దకు వచ్చా. జిల్లాకు వచ్చినపుడు ఉత్తమ కార్యకర్తలు, కార్యకర్తలను కలుస్తానని ఇచ్చిన హామీమేరకు మీ ముందు నిలబడుతున్నా. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును నిర్దేశిస్తూ ఆరుశాసనాలు ప్రకటించాం. తెలుగుజాతి విశ్వఖ్యాతి, అన్నదాత కు అండగా, యువగళం, స్త్రీశక్తి, సోషల్ రీఇంజనీరింగ్ – పేదల సేవలో, కార్యకర్తే అధినేత. ఒకటికి 10సార్లు మాట్లాడి ఈ శాసనాలు పెట్టాం. సామాన్య కార్యకర్త నుంచి పొలిట్ బ్యూరో వరకు ఇదే లైన్ నరనరాన ఎక్కించాలి. ఈరోజు మనం అధికారం పీఠంపై కూర్చోవడానికి కార్యకర్తలే కారణం. కార్యకర్తల ఆకాంక్షల నాయకులు పనిచేయాలి. నమ్ముకున్న సిద్ధాంతం కోసం కేడర్ కష్టపడాలి. సమస్యలుంటే మాట్లాడాలి, పోరాడాలి, సాధించాలి. తల్లికివందనం పథకం కింద త్వరలో ఒకేసారి తల్లుల ఖాతాలో డబ్బు వేస్తున్నాం. సంక్షేమంలో వెనకడుగు వేసేది లేదు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తున్నాం. గత అయిదేళ్ల విధ్వంసక పాలన వల్ల అన్నీ ఒకేసారి చేయాలంటే డబ్బు మనవద్ద లేదు. దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రామం, జోనల్, మండలం, జిల్లాస్థాయిల్లో ఎక్కడిక్కడే సమస్యలు పరిష్కరించాలి. సాధ్యం కాకపోతే మా దృష్టికి తేవాలి. పార్టీపై అలిగి ఇళ్లలో కూర్చుంటే రాష్ట్రానికి అన్యాయం చేసిన వారవుతారు. వైసీపీ అధినేత జగన్ ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా బెంగుళూరులో ప్యాలెస్ లో పడుకుంటారు. కార్యకర్తలను కలవరు. ఆయన ఇంటిముందు గేటు 30 అడుగులు కట్టారు. ఓడిపోయాక కార్యకర్తలు లోపలకు వెళ్లకుండా జైలుమాదిరి గేటు కట్టుకున్నాడు. కార్యకర్తలను కలవరు, వారు చెప్పింది వినరు. అధికారంలో ఉన్నా మనం ప్రతిపక్షంలో మాదిరి వ్యవహరించాలి. 10 నిర్ణయాల్లో 3 తప్పు అవుతాయి, సరిచేసుకుంటాం. ఇది మన ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం, సంక్షేమం అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతాం. గత ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటాం. మీ భవిష్యత్తుకు నాది బాధ్యత. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు, నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల వివరాలిస్తే పార్టీ కార్యాలయం ద్వారా పరిష్కరిస్తాం" అని మంత్రి లోకేశ్ చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ ు పాల్గొన్నారు.

# కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్ రావు

ఈ విచారణలో ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు దారితీసిన పరిస్థితులు, బ్యారేజీల నిర్మాణం, నిధుల సమీకరణ వంటి పలు కీలక అంశాలపై హరీశ్ రావు కమిషన్‌కు తన వాదనలు వినిపించారు. ప్రాజెక్టు లేఅవుట్‌ను చూపిస్తూ ఆయన వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేయడానికి ప్రధానంగా మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి వచ్చిన అభ్యంతరాలే కారణమని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత తక్కువగా ఉందని, ఈ విషయాన్ని సీడబ్ల్యూసీ రెండు వేర్వేరు లేఖల ద్వారా తెలిపిందని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించిందని ఆయన అన్నారు. ఈ లేఖలను కూడా కమిషన్‌కు సమర్పించినట్లు చెప్పారు. "తమ్మిడిహట్టి వద్దే బ్యారేజీ నిర్మించడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కూడా కోరాం. కానీ, ఏకపక్షంగా పనులు మొదలుపెడితే ఖర్చు వృథా అవుతుందని వారు చెప్పారు" అని హరీశ్‌రావు వివరించారు. అనంతరం మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా నాటి సీఎం ఫడ్నవీస్‌ను కలిసి తమ్మిడిహట్టి వద్ద అనుమతి ఇవ్వాలని, ఎంత నష్టపరిహారమైనా చెల్లిస్తామని కోరినట్లు తెలిపారు. "ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం (మహారాష్ట్ర, కేంద్రం, తెలంగాణలో) తమ్మిడిహట్టి ఒప్పందం కుదర్చడంలో విఫలమైంది. అలాంటిది మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే వాప్కోస్ సంస్థ ద్వారా సర్వే చేయించిన తర్వాత ప్రాజెక్టు స్థలాన్ని మార్చాల్సి వచ్చిందని కమిషన్‌కు స్పష్టం చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా, అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్ రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్‌లో మార్పులు జరిగాయని, గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి స్థల మార్పులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీటిని తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు సూచించడంతో, వారి సలహా మేరకే స్థలం మార్చినట్లు వివరించారు. ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని, దీనికి కూడా మంత్రివర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీ ఉన్నాయని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు చెప్పారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా, ప్రాజెక్టుల్లో నీటి నిల్వ అనేది పూర్తిగా ఇంజినీర్లు చూసుకునే సాంకేతిక అంశమని, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్ రావు వివరించారు. విచారణ అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ, "కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించాను. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు.

# తొలిసారి ఎమ్మెల్యే.. తొలిసారే మంత్రి..

మొదటి పేజి తరువాయి

తొలిసారి ఎమ్మెల్యే అయిన ఆయన.. వెంటనే మంత్రి పదవి చేపట్టి ఘనత సాధించారు. గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ నుంచి ఎల్కోటి ఎల్లారెడ్డి (మక్తల్), పి.చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్), చిత్తరంజన్‌దాస్ (కల్వకుర్తి), శ్రీనివాసరావు (నాగర్‌కర్నూల్), పులి వీరన్న (మహబూబ్‌నగర్)కు ఈ అవకాశం దక్కగా.. శ్రీహరి వారి సరసన చేరడం విశేషం. కాగా, వాకిటి శ్రీహరితో పాటు ఆయన కుటుంబసభ్యులందరూ విద్యావంతులే. శ్రీహరితో పాటు ఆయన భార్య, ఆయన తమ్ముడు, మరదలు ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ప్రజాసేవలోనే ఉన్నారు.

వ్యవసాయ కుటుంబం నుంచి..

మక్తల్ పట్టణం నేతాజీ నగర్‌కు చెందిన వాకిటి శ్రీహరిది తొలుత వ్యవసాయ కుటుంబం కాగా.. కాంగ్రెస్‌లో చేరి క్రమక్రమంగా రాజకీయాల్లోకి వచ్చారు. కాంగ్రెస్, గాంధీ కుటుంబానికి విధేయుడిగా ఉంటూ ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌తో పాటు పార్టీలో మండల, ఉమ్మడి జిల్లా, విభజన అనంతరం నారాయణపేట జిల్లాలో వివిధ హోదాల్లో సేవలందించారు. వాకిటి శ్రీహరి తల్లి రాములమ్మ స్టాఫ్ నర్స్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. స్థానికంగా వేలాది మంది నిరుపేద మహిళలకు ఉచితంగా కాన్పులు చేసి రాములమ్మ సిస్టర్‌గా పేరు సాధించారు. తండ్రి వాకిటి నరసింహులు వ్యవసాయంతో పాటు చిన్నపాటి కాంట్రాక్టర్‌గా పనిచేశారు. వీరికి మొత్తం ఆరుగురు సంతానం కాగా.. నాలుగో కాన్పులో శ్రీహరి జన్మించారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్న ఆయన డిగ్రీ (బీఏ) దాకా విద్యాభ్యాసం కొనసాగించారు. 1996లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆయన మక్తల్ సర్పంచ్‌గా, జెడ్పీటీసీ సభ్యుడిగా, ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తాజాగా సామాజిక సమీకరణాల్లో భాగంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయనను కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గంలోకి తీసుకుంది.

మంత్రి శ్రీహరిని సన్మానించిన ఎమ్మెల్యే యెన్నం

రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరిని ఆదివారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్‌పీ వెంకటేశ్, నాయకులు బెక్కరి మధుసూదన్‌రెడ్డి, ముకుందం రమేష్ పాల్గొన్నారు.

విధేయత.. సామాజిక సమీకరణాలు..


వాకిటి శ్రీహరి విద్యార్థి దశలో యూత్ కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి ఆ పార్టీలోనే కొనసాగారు. సుదీర్ఘకాలంగా పార్టీకి విధేయుడిగా ముద్రపడిన ఆయనకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో మంచి సాన్నిహిత్యం ఉంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను మక్తల్ నియోజకవర్గంలో విజయవంతం చేసి ప్రశంసలు పొందారు. దీంతో పాటు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన క్రమంలో మంత్రివర్గంలో బీసీలకు, అందులోనూ ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వారికి చోటు కల్పించాలన్న డిమాండ్ పెరిగింది. లోక్‌సభ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ సైతం ముదిరాజ్‌కు మంత్రి పదవి ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా గెలిచిన ఎమ్మెల్యేలలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే శ్రీహరి ఒక్కరే కాగా.. విధేయత, సామాజిక సమీకరణాలు ఆయనకు కలిసి వచ్చాయని.. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

రాజకీయ నేపథ్యం..

వాకిటి శ్రీహరి 1990 నుంచి 1993 వరకు ఎన్ఎస్‌యూఐ మక్తల్ మండల ప్రెసిడెంట్‌గా.. 1993-1996 వరకు యూత్ కాంగ్రెస్ మక్తల్ మండల అధ్యక్షుడిగా.. 1996 నుంచి 2001 వరకు మక్తల్ మండల కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశారు. 2001-2006 వరకు మక్తల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధిక మెజార్టీ సాధించి రికార్డుల్లోకెక్కారు. 2001-2006 ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. 2006 నుంచి 2011 వరకు వాకిటీ శ్రీహరి సతీమణి వాకిటి లలిత దాసర్‌పల్లి ఎంపీటీసీ సభ్యురాలిగా ఉన్నారు. 2006 నుంచి 2011 వరకు ఆమె కాంగ్రెస్ మక్తల్ మండల అధ్యక్షురాలిగా పనిచేశారు. 2006 నుంచి 2012 వరకు వాకిటి శ్రీహరి సోదరుడు వాకిటి శేషగిరి మక్తల్ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా.. 2006 నుంచి 2014 వరకు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. 2014 నుంచి 2018 వరకు వాకిటి శ్రీహరి మక్తల్ జెడ్పీటీసీ సభ్యుడిగా సేవలందించారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనే రెండో మెజార్టీ స్థానంలో నిలిచారు. 2014 నుంచి 2018 వరకు కాంగ్రెస్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్‌గా.. 2014 నుంచి 2018 వరకు మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2018 నుంచి వాకిటి శ్రీహరి కృష్ణా జలాల పరిరక్షణ సమితి సభ్యుడిగా ఉన్నారు. పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డితో కలిసి పనిచేశారు. 2019లో వాకిటి శ్రీహరి సోదరుడి భార్య రాధిక మక్తల్ మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. 2022 సెప్టెంబర్ 03 నుంచి 2024 ఫిబ్రవరి వరకు నారాయణపేట జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసి.. సమీప బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై 17,525 ఓట్లతో గెలుపొందారు. తాజాగా రెండో దఫాలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కేబినెట్‌లో చోటుదక్కించుకున్నారు.

# కొమ్మినేని అరెస్ట్‌పై వైఎస్ జగన్ స్పందన

మొదటి పేజి తరువాయి



కొమ్మినేని శ్రీనివాసరావుని ఏపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసింది. ఆ అరెస్టుపై వైఎస్ జగన్ ఎక్స్ వేదిగా ట్వీట్ చేశారు. 'ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారు. ఏడాది కాలంగా చంద్రబాబు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా, ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారు. తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం? సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్ట్‌లు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా? ఇప్పటికీ కొనసాగడం లేదా? ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారు. కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారికాదు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడు. ఆయన నిష్పక్షపాతంగా డిబేట్లు చేయడం తట్టుకోలేక 2014-19 మధ్య ఆ ఛానల్‌పై ( గతంలో, సాక్షి కాదు) ఆంక్షలు విధించారు. ఇప్పుడుకూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్షసాధిస్తున్నారు. కొమ్మినేని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. చంద్రబాబుగారూ.. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే. అందులో ఏడాది గడిచిపోయింది. నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని, చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండి. చెడు సంప్రదాయాలకు నాందిపలుకుతూ ఇవాళ ఏది విత్తుతారో, రేపు అదే పండుతుంది, అది రెండింతలవుతుందని మర్చిపోకండి' అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం.. ఒకేసారి 479 డ్రోన్లతో దాడి!

**న్యూఢిల్లీ,:** ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న సంఘర్షణలో రష్యా దాడుల తీవ్రతను పెంచింది. తమ వాయుసేన స్థావరాలపై ఉక్రెయిన్ దాడులకు ప్రతిగా మాస్కో కఠినంగా స్పందిస్తోంది. గత మూడేళ్ల యుద్ధ కాలంలో ఎన్నడూ లేని విధంగా, ఏకంగా 479 డ్రోన్లు, 20 క్షిపణులతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడినట్లు కీవ్ వాయుసేన వర్గాలు ధృవీకరించాయి. ఈ దాడులు ప్రధానంగా మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నాయని ఆ వర్గాలు తెలిపాయి.

కీవ్ ప్రతిఘటన.. అంతర్జాతీయ ఆందోళన

రష్యా ప్రయోగించిన ఆయుధాల్లో అత్యధిక భాగం తమ గగనతల రక్షణ వ్యవస్థలు మార్గమధ్యంలోనే కూల్చివేశాయని ఉక్రెయిన్ ప్రకటించింది. మొత్తం 277 డ్రోన్లు, 19 క్షిపణులను నిర్వీర్యం చేసినట్లు పేర్కొంది. కేవలం 10 డ్రోన్లు లేదా క్షిపణులు మాత్రమే నిర్దేశిత లక్ష్యాలను ఛేదించగలిగాయని వెల్లడించింది. సాధారణంగా రష్యా డ్రోన్ దాడులు సాయంత్రం మొదలై తెల్లవారే వరకు కొనసాగుతున్నాయి. ఇటీవల కాలంలో మాస్కో పౌర నివాసాలపై దాడులకు పాల్పడుతోందన్న విమర్శలు అంతర్జాతీయంగా వ్యక్తమవుతున్నాయి. ఈ దాడుల కారణంగా ఇప్పటివరకు సుమారు 12,000 మంది ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి.

రష్యా నౌకాదళానికి పుతిన్ కొత్త దిశ

ఉక్రెయిన్‌పై వైమానిక దాడులను తీవ్రతరం చేయడంతో పాటు, రష్యా తన నౌకాదళాన్ని బలోపేతం చేయడంపై కూడా దృష్టి సారించింది. ఈ మేరకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తమ దేశ నౌకాదళం కోసం రూపొందించిన సరికొత్త వ్యూహానికి ఆమోదముద్ర వేశారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నౌకాదళంగా రష్యా నేవీని తీర్చిదిద్దడమే ఈ వ్యూహం యొక్క ప్రధాన లక్ష్యమని క్రెమ్లిన్ ప్రతినిధి నికోలాయ్ పత్రుషెవ్ వెల్లడించారు. అయితే, ఈ ప్రణాళికకు సంబంధించిన మరిన్ని వివరాలను ఆయన వెల్లడించలేదు. ప్రస్తుతం చైనా, అమెరికా తర్వాత రష్యా మూడో అతిపెద్ద నౌకాదళాన్ని కలిగి ఉంది. అయినప్పటికీ, ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యా నౌకాదళానికి కొన్ని ఎదురుదెబ్బలు తగిలాయి. మాస్కో వద్ద ప్రస్తుతం 79 జలాంతర్గాములు ఉండగా, వాటిలో 14 అణుశక్తితో పనిచేసేవి ఉన్నాయి. వీటితో పాటు 222 యుద్ధ నౌకలు కూడా రష్యా అమ్ములపొదిలో ఉన్నాయి. పుతిన్ తాజాగా ఆమోదించిన వ్యూహం ప్రకారం, 2050 నాటికి రష్యా నౌకాదళాన్ని అత్యంత శక్తిమంతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## అదానీ పోర్టుకు ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ నౌక

**న్యూఢిల్లీ,:** భారత సముద్ర వాణిజ్య రంగంలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ నౌక 'ఎంఎస్‌సీ ఇరినా' ఈ రోజు అదానీ గ్రూప్ నిర్వహిస్తున్న కేరళలోని విళింజం అంతర్జాతీయ ఓడరేవుకు చేరుకుంది. ఈ భారీ నౌక మంగళవారం వరకు ఇక్కడే ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ పరిణామం అత్యంత భారీ కంటైనర్ నౌకలను (అల్ట్రా-లార్జ్ కంటైనర్ వెసెల్స్ - యూఎల్‌సీవీ) నిర్వహించడంలో విళింజం పోర్టుకున్న అపార సామర్థ్యాన్ని స్పష్టం చేస్తోంది. ప్రపంచంలోనే అత్యధిక టీఈయూ (ఇరవై అడుగుల సమానమైన యూనిట్) సామర్థ్యం కలిగిన ఎంఎస్‌సీ ఇరినా, ఏకంగా 24,346 టీఈయూల కంటైనర్లను మోసుకెళ్లగలదు. ఇది ప్రపంచ షిప్పింగ్ రంగంలో ఈ నౌకను ఒక శక్తివంతమైనదిగా నిలబెడుతోంది. ఈ నౌక పొడవు 399.9 మీటర్లు కాగా, వెడల్పు 61.3 మీటర్లు. అంటే, ఒక సాధారణ ఫిఫా ఫుట్‌బాల్ మైదానం కంటే దాదాపు నాలుగు రెట్లు పెద్దది. ఆసియా, యూరప్ మధ్య పెద్ద మొత్తంలో కంటైనర్ల రవాణాను సులభతరం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన ఎంఎస్‌సీ ఇరినా, వాణిజ్య మార్గాలను, లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేయబడిన ఈ ఓడరేవుకు, ఎంఎస్‌సీ ఇరినా వంటి భారీ నౌక రాక ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. అదానీ పోర్ట్స్ అండ్ ఎస్ఈజెడ్ లిమిటెడ్ అభివృద్ధి చేసి, నిర్వహిస్తున్న ఈ పోర్టుకు ఇటీవలే ఎంఎస్‌సీ తుర్కియే, ఎంఎస్‌సీ మిచెల్ కాపెల్లిని వంటి ఇతర ఐకాన్-క్లాస్ నౌకలు కూడా వచ్చాయి. దీంతో సముద్ర వాణిజ్యంలో ఈ పోర్టు ఒక కీలక కేంద్రంగా తన ఖ్యాతిని మరింత పటిష్టం చేసుకుంటోంది. ఎంఎస్‌సీ ఇరినా నౌకను మార్చి 2023లో ప్రారంభించగా, అదే ఏడాది ఏప్రిల్‌లో తన తొలి ప్రయాణాన్ని మొదలుపెట్టింది. లైబీరియన్ జెండాతో ప్రయాణించే ఈ నౌక, కంటైనర్లను 26 అంచెల వరకు పేర్చగలిగేలా ఇంజనీరింగ్ చేయబడింది, ఇది కంటైనర్ స్టాకింగ్‌లో అసమానమైన సామర్థ్యాన్ని అందిస్తుంది. ముఖ్యంగా, ఎంఎస్‌సీ ఇరినా తన ముందున్న ఓఓసీఎల్ స్పెయిన్ కంటే 150 టీఈయూల అధిక సామర్థ్యం కలిగి ఉండటం విశేషం. పర్యావరణ పరిరక్షణ ప్రమాణాలకు అనుగుణంగా, ఈ నౌకలో ఇంధన ఆదా ఫీచర్లు అమర్చారు. ఇవి కార్బన్ ఉద్గారాలను 4 శాతం వరకు తగ్గించడంలో సహాయపడతాయి. తద్వారా కార్యాచరణ సామర్థ్యాన్ని కొనసాగిస్తూనే దాని కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను గణనీయంగా తగ్గిస్తుంది. విళంజం అంతర్జాతీయ ఓడరేవులో ఎంఎస్‌సీ ఇరినా డాకింగ్ ప్రపంచ షిప్పింగ్‌లో పోర్టు వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కి చెప్పడమే కాకుండా, సముద్రయానంలో సుస్థిర పద్ధతుల దిశగా ఒక ముందడుగును సూచిస్తుంది. భవిష్యత్ పరిశ్రమ అభివృద్ధికి ఇది ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.


# ఫోన్ ట్యాపింగ్ కేసు.. సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

**హైదరాబాద్, :** తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రత్యేక ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. నిన్న హైదరాబాద్‌కు తిరిగొచ్చిన ఆయన ఈరోజు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. దర్యాప్తునకు సహకరించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో నెలల తరబడి అమెరికాలో ఉన్న ఆయన నిన్న నగరానికి చేరుకున్నారు. ఆదివారం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన ప్రభాకర్ రావు, భారత్‌కు వచ్చిన మూడు రోజుల్లోగా అధికారుల ముందు హాజరుకావాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులను అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆయన సిట్ విచారణకు మార్గం సుగమమైంది. ఇక, ఈ కేసులో ఏ1గా ఉన్న ఆయన నుంచి కీలక సమాచారం రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఇప్పటికే రాధకిషన్ రావు, ప్రణీత్‌రావు, తిరుపతన్న, భుజంగరావులను సిట్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్‌రావును ప్రశ్నించనున్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ప్రభాకర్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదైనప్పటి నుంచి ఆయన అమెరికాలోనే ఉంటున్నారు. ఈ క్రమంలో భారత అధికారులు ఆయన పాస్‌పోర్ట్‌ను రద్దు చేయడంతో పాటు రెడ్ కార్నర్ నోటీసు కూడా జారీ చేశారు. ఏడాదికి పైగా విచారణకు సహకరించకుండా తప్పించుకు తిరుగుతున్నందున, నాంపల్లి క్రిమినల్ కోర్టు ఇటీవలే ఆయన్ను పరారీలో ఉన్న వ్యక్తిగా ప్రకటించింది. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ప్రయాణ పత్రం కోసం భారత రాయబార కార్యాలయం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి వచ్చిందని ఆయన తరఫు న్యాయవాది గతంలో కోర్టుకు తెలియజేశారు.

## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ. 182 కోట్ల జీరో టిక్కెట్లు జారీ.. -మల్లు భట్టివిక్రమార్క

**హైదరాబాద్, :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం విజయవంతంగా కొనసాగుతోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు రూ. 182 కోట్ల విలువైన జీరో టికెట్లను జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. సోమవారం సూర్యాపేట ఆర్టీసీ డిపోలో కొత్తగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భట్టి విక్రమార్క ప్రసంగించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందిస్తున్న ఉచిత ప్రయాణ సేవలకు సంబంధించి కొందరు వ్యక్తం చేసిన ఆందోళనలు అవాస్తవమని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మహిళలు ఉచితంగా ప్రయాణించినప్పటికీ, ఆ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసీకి క్రమం తప్పకుండా చెల్లిస్తోందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఈ పథకం కింద తెలంగాణ ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం రూ. 6,088 కోట్లు చెల్లించిందని వివరించారు. "ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సులు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. దీనివల్ల సంస్థ ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎంతగానో దోహదపడుతోంది" అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉచిత ప్రయాణ పథకంపై వచ్చిన అనుమానాలను నివృత్తి చేస్తూ, ఆర్టీసీకి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## మహిళలు నిరసన తెలుపుతుంటే 'సంకరజాతి' అంటారా?



**అమరావతి,:** కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ పై వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమను అవమానించిన వారి ఫోటోల వద్ద మహిళలు శాంతియుతంగా నిరసన తెలియజేస్తే, వారిని వైసీపీ నాయకులు 'సంకరజాతి' అని అభివర్ణించడం దారుణమని మండిపడ్డారు. "ఏమిటీ ఈ భాష? ఏమిటీ విపరీత ప్రవర్తన?" అంటూ ఆయన వైసీపీ నేతల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల పట్ల వైసీపీ నాయకులు, సాక్షి మీడియాకు చెందిన కొందరు జర్నలిస్టులు అనుసరిస్తున్న వైఖరిని మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా తప్పుపట్టారు. "తలపండిన సాక్షి జర్నలిస్టులు మహిళలను వేశ్యలు అంటూ అవమానించారు. ఇప్పుడు వైసీపీ నేతలు మహిళల్ని కించపరుస్తూ సంకరజాతి అంటూ దిగజారి మాట్లాడుతున్నారు. మహిళలు అంటే ఎందుకు ఇంత చిన్నచూపు!" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల ప్రవర్తన, జగన్ రెడ్డి తన తల్లిని, చెల్లిని తరిమేసిన అమానవీయ తీరును ఆదర్శంగా తీసుకున్నట్లుగా ఉందని ఆయన విమర్శించారు. మహిళల జోలికి వస్తే, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని నారా లోకేశ్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కు ఉందని, అలాంటి వారిని కించపరిచేలా మాట్లాడటం సహించరానిదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సజ్జల వ్యాఖ్యల వీడియోను లోకేశ్ పంచుకున్నారు. ఇటీవల సాక్షి టీవీలో ప్రసారమైన ఓ చర్చా కార్యక్రమంలో కృష్ణంరాజు అనే జర్నలిస్టు "అమరావతి వేశ్యల రాజధాని" అంటూ అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే పోలీసులు సాక్షి టీవీ ప్రజెంటర్ కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్ట్ చేశారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న
## కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి ఆర్.ఎస్.యు



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలైన నారాయణ శ్రీ చైతన్య అలాగే మరికొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. 25 వేల నుంచి మూడు లక్షల వరకు నర్సరీ నుంచి పదో తరగతి వరకు అక్రమ వసూలుకు పాల్పడుతున్నారని ఆర్.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల శ్రీధర్ తెలిపారు. జిల్లాలోని కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా చదువు పేరుతో తల్లిదండ్రుల దగ్గర నిలువు దోపిడీ చేస్తున్నారు.పుస్తకాలు,యూనిఫామ్, షూ ఇలాంటి అమ్మకాలు కూడా స్కూల్ ఆవరణంలోనే అమ్ముతున్నారని స్థానిక విద్యాశాఖ అధికారులు అన్నీ తెలిసి కూడా ఏమి తెలియనట్టు వ్యవహరిస్తున్నారు. అలాగే ఫిట్నెస్ లేని బస్సులు నడపడంతో పాటు ఎటువంటి అనుమతులు లేకుండా స్కూలు ఆవరణము హాస్టల్ కూడా నడుపుతున్నారని అలాగే జిల్లా వ్యాప్తంగా అనేక విద్యాసంస్థలకు ఎటువంటి గుర్తింపులు లేకపోయినా స్థానిక అధికారుల అండదండలతో విద్యార్థులను చేర్చుకొని విద్యాసంస్థలు నడుపుతున్నారని విచారణకు ఆదేశిస్తే కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థల అక్రమాలు బయటకు వస్తాయని తెలియజేసిన ఆర్.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. తమరు దయ తలచి కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల తో పాటు కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల పై విచారణకు ఆదేశించాలని విన్నవిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.యు జిల్లా కార్యదర్శి కౌశిక్ , విక్రమ్, శివ నందు ఆర్.ఎస్.యు నాయకులు పాల్గొన్నారు.

## రైళ్ళను పునరుద్ధరించాలని సిపిఐ
## ఆధ్వర్యంలో పెండేకల్ ఆర్ఎస్ రైల్వే స్టేషన్ లో మహాధర్నా...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): పెండేకల్ ఆర్ఎస్ రైల్వే జంక్షన్ పరిధిలోని దాదాపు 10 గ్రామాల ప్రజలు సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబిరసూల్, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ మాట్లాడుతూ కరోనా టైం లో రద్దయిన ప్యాసింజర్ ఎక్స్ప్రెస్ రైళ్లను మళ్ళా తిప్పాలంటూ గుంతకల్ డిఆర్ఎంకు విన్నత పత్రం పంపియాలంటూ స్టేషన్ మాస్టర్ కు విన్నత పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు నబి రసూల్ గారు తుగ్గలి మండలం సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ గారు తుగ్గలి మండలం సహాయ కార్యదర్శి చదువుల కాశి సిపిఐ గ్రామాల కార్యదర్శి సూరారెడ్డి, ఫొటో వెంకటేష్, మద్దిలేటి, వినోదు ప్రతాప్ బాబు పీరా నాగరాజు మారెళ్ళ నాగేష్ సిపిఐ సీనియర్ నాయకులు నరసింహులు రాంపల్లి లాలప్ప రంగడు రామిరెడ్డి సుంకన్న బాలగౌడు కోళ్ల ఫారం ఆంజనేయులు మరియు చుట్టుముట్టు గ్రామాల ప్రజలు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బొందిమడుగులలో
## వేరు శనగ సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేసిన టీడీపీ నాయకులు....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని బొంది మడుగుల గ్రామ పంచాయతీ లోని రైతు భరోసా కార్యాలయంలో పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు బొందిమడుగుల గ్రామ సర్పంచ్ చౌడప్ప, గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామ వ్యవసాయశాఖ అధికారి మరియు గ్రామ పంచాయతీ సెక్రటరీ చిన్న వెంకటేష్ ఆద్వర్యంలో బొంది మడుగుల గ్రామం లోని స్థానికంగా ఉన్న రైతు భరోసా కార్యాలయంలో సర్పంచ్ గౌరవ సలహాదారులు టీడీపీ నాయకులు ఎస్ ప్రతాప్ యాదవ్ గ్రామ పంచాయతీ లోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వేరుశనగ సబ్సిడీ విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సలహా దారులు ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూరాయితీపై వేరుశనగ విత్తన బొందిమడుగుల రైతు సేవ కేంద్రం పరిధిలోని రైతులకు 2025 ఖరీఫ్ సీజన్లో 40శాతం రాయితీపై వేరుశనగ విత్తన పంపిణీ సోమవారం రోజు రైతు సేవ కేంద్రంలో రైతులకు అందించడం సంతోషంగా ఉన్నదని,ఇందులో భాగంగా బొందిమడుగుల రైతులకు కె 6 రకం 50 క్వింటాల్లు మరియు టీసీజిఎస్ 1694 క్వింటాల్లు అందుబాటులో ఉంచడం జరిగింది. గ్రామ రైతులకు వేరుశనగ విత్తనాలు కావలసిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కూడా వీలు కల్పించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ లోని టీడీపీ నాయకులు కార్యకర్తలు వీరేంద్ర.వెంకటరాముడు వెంకటేశు.సుబ్బయ్య.నాగేష్ బి.వెంకట రాముడు.ఎస్ మాబు.ఎంపీఈఓలు రంగయ్య.లక్ష్మి.రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తాం....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోనే గిరి గేట్ల గ్రామపంచాయతీలోనే ప్రజలందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తామని సర్పంచ్ బైరాపు విజయలక్ష్మి, సర్పంచ్ గౌరవ సలహాదారుడు బైరాపు మధుబాబు చౌదరి లు అన్నారు. సోమవారం గిరి గేట్ల గ్రామంలో జరుగుతున్న ఇంటింటికి కుళాయి పైప్ లైన్ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి కొళాయి వేసి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తామని తెలిపారు. అలాగే గ్రామంలో పారిశుధ్యం లోపించకుండా, వీధిలైట్ల సమస్య లేకుండా చూస్తామని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన
# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు, జూన్ 10 (శుభోదయం న్యూస్) : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోమవారం తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు 15 విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 10 లక్షల , 17, వేల178 రూపాయల నువ్వు ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది పేదలు అనారోగ్యంతో చికిత్స చేయించుకున్నారని అనంతరం తన వద్దకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కింద పెట్టించాలని దీంతో తాను వారి దరఖాస్తుల పెట్టించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## గుంతకల్లు నియోజకవర్గ వర్గాన్ని
## అభివృద్ధి బాటలో నడిపిస్తా : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు, జూన్ 10 (శుభోదయం న్యూస్): గుంతకల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు సోమవారం పలు అభివృద్ధి పనులకైనా శంకుస్థాపనలు చేశారు ఇందులో భాగంగా 18 వ వార్డు వాల్మీకి నగర్లో వాల్మీకి కమిటీ హాల్ భోజనశాల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు, మూడు లక్షల 20వేలరూపాయలతోభోజనశాల, తాగునీటి పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు.

## రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 10 (శుభోదయం న్యూస్) : రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారంఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గుంతకల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి సహాయ కార్యదర్శి మహేష్ మాట్లాడుతదేశంలో చిన్న చీమ నుండి మనిషి వరకు బ్రతకాలి అంటే తిండి కావాలి ,అలాంటి తిండి ఉత్పత్తి చేసే రైతుకు రక్షణ కరువై ,ఉరికొయ్యలకు వేలాడుతున్నాడు. అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి కార్యక్రమంలో భాగంగా రైతులకు మరియు భూమిలేని కౌవులు రైతులకు తక్షణమేఅన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సహాయం అందించాలి. , 90% సబ్సిడీతో నాణ్యత కలిగిన అన్ని రకాల పంటల విత్తనాలు అందించాలి ప్రతి ఏడాది పెరుగుతున్న సాగు ఖర్చులు దృష్టిలో పెట్టుకొని స్కిల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి 5 లక్షల వరకు పంట రుణాలు అందించాలి. ఫోర్ గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి ., రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు ఎటువంటి హామీ లేని పంట రుణాలు కౌలు రైతులకు ఇవ్వాలి ., కౌలు రైతుల రక్షణ సంక్షేమ కోసం సమగ్రమైన నూతన కౌవులు చట్టాలను తీసుకొనిరావాలి.దశాబ్దాలుగా వినియోగంలో ఉన్న ప్రాజెక్టులు రిజర్వాయర్లు ప్రధాన కాలువలు పంట కాలువలు మరమ్మతులకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి పనులు చేపట్టాలి. తదితర పంటలకు ప్రక్క రాష్ట్రాలలో మాదిరిగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా కింటాలుకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలి.పామాయిల్, దిగుమతి సు%శీ%ఖాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ఉన్న సమీక్షించాలి .ఫ్రూట్ జ్యూస్ పై కేంద్ర ప్రభుత్వం విధించిన 40 శాతం జీఎస్టీ ని రద్దు చేయాలి.నియోజకవర్గంలో 42 చెరువులు, కు%శీ%టలు కబ్జాలకు గురి కాకుండా, కంచవేసి ఆంద్రీనీవా నీరుతో నింపాలని మొదలగు సమస్యలపై నాయకులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎండి గౌస్ రైతు సంఘం నాయకులు ఎన్ కొట్టాల్ భాష ,ఆదినారాయణ , చితాంబరం,పృథ్వి, కత్తి సీన, రమేష్, వెంకటేష్ ములకలపెంట రైతు నాయకులు పరశురాముడు,. జి కొట్టాల గ్రామ రైతులు నాగేంద్ర, రంగనాయకులు, నాగరాజు, రాముడు, పెద్దన్న మొదలగువారు పాల్గొన్నారు,

## జిల్లాలోనే గుంతకల్ నియోజకవర్గాన్ని
## అగ్రగామిగా నిలపాలి - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 10 (శుభోదయం న్యూస్): జిల్లాలోనే గుంతకల్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలపాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అధికారులను కోరారు సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన కాన్స్టిట్యూషన్ విజన్ ఆక్షన్ ప్లాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047 కార్యక్రమం చేపట్టి భవిష్యత్తులో రాష్ట్రాన్ని అగ్రహారం అగ్రగామిగా నిలవాలని అందుకు అనుగుణంగా ముందుకు దూసుకుపోతున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో గమ్మున నారాయణస్వామి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు సిపాయి భాషను పరామర్శించిన....
# వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 10 (శుభోదయం న్యూస్) : గుంతకల్ మండలం వైటి చెరువు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సిపాయి భాష భాషను సోమవారం వైటి చెరువు గ్రామంలోని ఆయన ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు ఆరోగ్యాన్ని బాగా చూసుకోవాలని కోరారు తాము అండగా ఉంటామన్నారు తన తండ్రి వై వెంకట్రామిరెడ్డి తన కుటుంబం ఎప్పుడు నాయకులకు కార్యకర్తల కు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వివరించారు.

## తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాలతో నిఘా.



నంద్యాల రిపోర్టర్/మోహన్ (శుభోదయం న్యూస్): ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల ఏఎస్పి మంద జావళి ఆల్ఫోన్స్ సూచనలతో, నంద్యాల తాలూకా ఎస్సై ఆధ్వర్యంలో టోల్ ప్లాజా మరియు రైతు నగరం చుట్టుప్రక్కల ఉన్న వెంచర్స్ బహిరంగ ప్రదేశాలలో పేకాట స్థావరాలు మరియు నాటు సారాయి తయారీ మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వారిపై డ్రోన్ ద్వారా నిఘా నిర్వహించారు. మూడు బహిరంగ మద్యపాన కేసులు గుర్తించిన తాలూకా పోలీస్ సిబ్బంది.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన
## విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిపా పురస్కార్ అవార్డులు



బల్లికురవ, శుభోదయం న్యూస్ : గత విద్యా సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించినటువంటి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ప్రతిభా పురస్కార అవార్డులను ప్రకటించింది. ఈ ఫలితాలలో బాపట్ల జిల్లా బల్లికురవ మండలం



కొప్పెరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మాదాల హేమా స్రవంతి, కంబాల సాయి చరణ్ తేజ ను గౌరవ బాపట్ల జిల్లా కలెక్టర్ శ్రీ వెంకట మురళి గారు, బాపట్ల ఎమ్మెల్యే వేగిసిన నరేంద్ర వర్మ గారు చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య గారి చేతులమీదుగా 20,000 నగదు బహుమతిని, ప్రతిభా పురస్కార మెమొంటోను, సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. వీరిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు ప్రత్యేకంగా అభినందించారు.ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా దీటైన విద్యను ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులకు అందించాలని ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ గారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఇంకా అనేక రకాలైనటువంటి ప్రోత్సాహక బహుమతులను ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది రైలు కిందపడి మహిళ ఆత్మహత్య



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 10 (శుభోదయం న్యూస్): జీవితంపై విరక్తి కలిగి బోయ అనిత అనే మహిళ(30) ఆదివారం రాత్రి 8 గంటలకు రైలు కింద పడి ఆత్మహత్యచేసుకున్నట్లు రైల్వే ఎస్సై మహేంద్రా పేర్కొన్నారు ఆయన వివరాల మేరకు తిలక్ నగర్ లో నివాసం ఉంటున్న బోయ సుధాకర్ బేల్దారుగా పనిచేస్తున్నాడు ఆయన భార్య అనిత వీరిద్దరికీ ఇద్దరు మగ పిల్లలు ఇద్దరు ఆడపిల్లలు సంతానం కలిగారు అయితే బోయ సుధాకర్ తరచూ మద్యపానం సేవించేవాడు కాగా బోయ అనిత కూడా కూలి పనులకు వెళుతుండేది. ఈ క్రమంలో తనకు వచ్చిన కూలి డబ్బును కూడా బోయ సుధాకర్ తీసుకొని మద్యపానం సేవించేవాడుఇంటి ఖర్చులకు ఏమి మిగలకపోవడంతో పాటు నలుగురు బిడ్డలను ఎలా పోషించాలో దిక్కు తెలియని భయాందోళనలకు గురైన బోయ అనిత సరస్వతి విద్యా మందిరం వద్ద ఉన్న రైల్వే బ్రిడ్జి వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది ఈ మేరకు ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని రైల్వే ఎస్సై మహేంద్ర తెలిపారు.

## ప్రభుత్వ వసతి గృహాలను
## వెంటనే పూర్తి చేయండి మోహన్ నాయక్





గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూన్ 10 (శుభోదయం న్యూస్) : నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాలను త్వరితగతిని పూర్తి చేయాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ నాయక్ డిమాండ్ చేశారు సోమవారం గుత్తి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మోహన్ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలు నిర్మాణానికి నోచుకోక అలాగే ఉండిపోయాయని వాటిని పూర్తి చేయాలన్నారు.

# రోడ్డు ప్రమాదం

పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం కామేపల్లి సమీపంలోని మెడికల్ కాలేజీ హైవే వద్ద వినాయక దేవాలయం వద్ద రోడ్డు ప్రమాదం. కారు ద్విచక్ర వాహనం డి. వ్యక్తికి తీవ్ర గాయాలు. పిడుగురాళ్ల ఆసుపత్రికి తరలింపు. పూర్తి సమాచారం అందాల్సి ఉంది.

# బద్వేల్ లో అనుమతులు లేని ప్రైవేట్ స్కూలు




బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ – శివారెడ్డి (శుభోదయం న్యూస్): బద్వేలు పట్టణంలో అనుమతులు లేకుండా గత రెండేళ్లుగా నర్సరీ నుండి పదవ తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తున్న బద్వేల్ పబ్లిక్ స్కూల్ (బిపిఎస్). సదరు స్కూలుకి బిల్డింగ్ పర్మిషన్ లేకుండా ఎటువంటి ఇతర పర్మిషన్లు లేకుండా ఇష్టానుసారం స్కూల్ నిర్వహణ. నాలుగు అంతస్తుల స్కూల్ బిల్డింగ్ కి గత రెండేళ్లు పైగా కేవలం రూపాయలు 271/- ప్రాపర్టీ టాక్స్ కడుతూ, పన్ను ఎగవేత కి పరోక్షంగా స్కూలు యాజమాన్యానికి దోహదపడుతున్న మున్సిపల్ అధికారులు. దీనిపై బద్వేల్ మున్సిపల్ కమిషనర్ ను సంప్రదించగా గత రెండేళ్లుగా కంప్యూటర్ సిస్టమ్ అప్డేట్ కాలేదని చెబుతూ కాలయాపన చేస్తున్నారు. సదరు స్కూలు సొంతంగా స్టార్ట్ చేయకుండా వేరే ఇతర స్కూలు లైసెన్సును సేకరించి ఆ స్కూల్ తరపున నడుపుతూ వారి పేరు మీదుగా పర్మిషన్లు తెచ్చుకున్న వైనం. అధిక ఫీజులు వసూలు చేస్తూ, పేరెంట్స్ తో అసభ్యకరంగా మాట్లాడుతూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్న స్కూలు యాజమాన్యం. బిల్డింగ్ పర్మిషన్ వివరాల కోసం మునిసిపల్ అధికారులను సంప్రదించగా అది అక్రమ కట్టడం గా నిర్ధారించారు. సదరు స్కూలుపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ మరియు మునిసిపల్ అధికారులను కోరడమైనది. ఎలాంటి పర్మిషన్లు లేని బద్వేల్ పబ్లిక్ స్కూల్ లో పదవ తరగతి వరకు క్లాస్ నిర్వహణకి పర్మిషన్లు ఎలా ఇచ్చారని జిల్లా విద్యాశాఖ అధికారి కడప వారిని సంప్రదించగా వీటిపై తగు చర్యలు తీసుకుంటామని చెబుతూ మాట దాటవేత. ఇప్పటికైనా బద్వేల్ పబ్లిక్ స్కూల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి కడప వారిని కోరడమైనది. తల్లిదండ్రులకు కూడా ఇటువంటి పర్మిషన్ లేకుండా నడుపుతున్న స్కూల్ లపై ఒక అవగాహన తెచ్చుకొని వారి పిల్లల భవిష్యత్తు గురించి మంచి నిర్ణయం తీసుకుంటారని కోరుకుంటున్నాం.

# :ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గుండెపోటుతో మరణం



బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్– శివారెడ్డి (శుభోదయం న్యూస్): పోరుమామిళ్ల ఫారెస్టు రేంజి వెంకటాపురం బీటు ఆఫీసర్ గా విధులు నిర్వ హిస్తున్న మేరువ రామాంజనేయులు ఆది వారం బైకుపై బద్వేలు వెళుతూ గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుక్ను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఈరోజు వారి స్వగ్రహానికి వెళ్లి రామాంజనేయులు మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చి అధైర్యపడవద్దు ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సీఎం భాష , జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, ఎంపిటిసి ఇషాక్, జిల్లా ప్రచారం విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మహిళలపై దుష్ప్రచారణ చేసిన వారిపై కేసు నమోదు



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ – శివారెడ్డి (శుభోదయం న్యూస్): రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు, మహిళల శీల హననం చేయించినందుకు, అమరావతిలో అధికంగా ఉన్న బీసీ ఎస్సీ మహిళలను అవమానించినందుకు, ప్రముఖ బౌద్ధ క్షేత్రం పై దాడి చేయించినందుకు, కుంభకోణాల నుంచి ప్రజాదృష్టిని మళ్లించేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్న జగన్ పై చర్యలు తీసుకోవాలని బద్వేల్ నియోజకవర్గ తెలుగు మహిళలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.


# క్యాన్సర్ వ్యాధితో మరణించిన జెడ్పిటిసి మనవడు



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్– శివారెడ్డి (శుభోదయం న్యూస్): బద్వేలు నియోజకవర్గం బి కోడూరు మండలానికి చెందిన జడ్పిటిసి దావీదు గారి మనవడు శ్రీ సురేంద్ర క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కడప రిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, ఈరోజు తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి, సురేంద్ర గారి పార్తివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, “ఇంత చిన్న వయసులో ఒక యువకుడు ఇలా కాలం చెరిపోవడం హృదయాన్ని కదిలించే విషయం. కుటుంబానికి ఇది తీరని లోటు” అని తెలిపారుతదుపరి, ఎమ్మెల్సీ బాధిత కుటుంబాన్ని ఓదార్చుతూ, పార్టీ తరపున వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి , సర్పంచ్ ముని రెడ్డి, జిలో

# ఎమ్మెల్యే ఆదేశాలతో
# యుద్ధ ప్రాతిపదికన పైపు లైను నిర్మాణం పనులు





బిట్రగుంట, (శుభోదయం న్యూస్) : కప్పరాళ్ళతిప్ప వద్ద జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న గిరిజన నైపుణ్య శిక్షణ కేంద్రంలోని విద్యార్థులకు తక్షణం నీరు అందించవలసిందిగా కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిఇచ్చినఆదేశాల మేరకుసోమవారంపైపులైను నిర్మాణంపనులుశరవేగంగా ప్రారంభమయ్యాయి. ఇటీవల నైపుణ్యశిక్షణకేంద్రంఅధికారలు శిక్షణాకేంద్రంలోనివిద్యార్థులునీటి సదుపాయంలేకపడుతున్న ఇబ్బందులనుశాసనసభ్యుని దృష్టికితీసుకొనిపోవడంతో స్పందించినఆయనగిరిజన సంక్షేమశాఖప్రత్యేకనిధులనుండి 5. 50వేలరూపాయలుమంజూరు చేయించార ు. పైప ులైనునిర్మాణంలోబాగంగారామాపురం ఏకలవ్యునివిగ్రహంవద్దనుండి శిక్షణకేంద్రంవరకునిర్మించే పైపులైనునిర్మాణానికిసోమవారం ఎంపీడీవోసుబ్రహ్మణ్యం తెలుగుదేశంపార్టీమండలకన్వీనర్ మాలెపాటినాగేశ్వరరావుతోకలిసి కొబ్బరికాయకొట్టిప్రారంభించాడు. పైకార్యక్రమంలోడిప్యూటీ ఎంపీడీవోనయూమ్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈరవీంద్రనాథ్,ఇంజనీరింగ్ సహాయకుడుప్రతాప్,తెలుగుదేశం నాయకులుబోగిరిప్రభాకర్, మనోహర్,ఎజ్కేలు,బత్తలమల్లితదతదితరులుపాల్గొన్నారు.

# బోగోలులో మమ అనిపించిన “యోగాంధ్రప్రదేశ్” ర్యాలీ




బిట్రగుంట, (శుభోదయం న్యూస్) : సంపూర్ణఆంధ్రప్రదేశ్ ను యోగాంధ్రప్రదేశ్ గా ఆరోగ్యాంధ్రప్రదేశ్ గామార్చేందుకురాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నయోగాపైఅవగాహనర్యాలీసోమవారంబోగోలులో నామమాత్రంగా నిర్వహించడంజరిగింది. బోగోలురైల్వేగేటువద్దనుండి 100మీటర్లుదూరంకూడాలేనిఅంబేద్కర్ విగ్రహంవరకుర్యాలీ నిర్వహించిఫోటోలుతీయించుకొని”మమ”అనిపించారు. ప్రభుత్వ పథకాల పట్ల చిత్తశుద్ధిలేకుండాఈవిధంగా నామమాత్రంగాకార్యక్రమాలునిర్వహిస్తేప్రభుత్వఅధికారులు,ప్రజాప్రతినిధులుప్రభుత్వసంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలలోనికి తీసుకొని వెళ్తారనేది ?ప్రశ్నార్ధకంగా మారింది. పైకార్యక్రమంలోతెలుగుదేశంపార్టీమండలకన్వీనర్ మాలేపాటినాగేశ్వరరావు,తాసిల్దార్ సురేష్ బాబు,ఎంపీడీవో సుబ్రహ్మణ్యం,ఇఓఆర్ డి నయుం,ఏపిఎం నవీన్,సచివాలయ సిబ్బందిపొదుపుమహిళలుతదితరులుపాల్గొన్నారు.

# కాలువల మరవత్తు పనులు
# సత్వరమే పూర్తి చేయాలి : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : నియోజకవర్గంలో చేపట్టిన కాలవల మరమత్తు పనులను సత్వరమే పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు అధికారులు ఆదేశించారు. సోమవారం ఉదయం గన్నవరం మండలం బుధవారం గ్రామ సమీపంలోని ఏలూరు కాలువ, ఉంగటూరు బ్రాంచ్ కెనాల్ మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును నీటి సంఘాల అధ్యక్షులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుండగా కాలవల్లో పూడిక తీత, మరమ్మతు పనులు పూర్తి కాక పోవటంతో పంట కాలువలకు సాగునీరు విడుదల చేయలేదన్నారు. కాలువల పనులు వేగవంతంగా పూర్తి చేసి సాగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని, నీటి సంఘాలు అధ్యక్షులు, డిసి చైర్మన్లు మరమ్మతు పనులను దగ్గరుండి పర్యవేక్షించాలని యార్లగడ్డ సూచించారు.

# ఇమ్మాన్యూల్ మృతి ఎం.ఈ.ఎఫ్ కు తీరని లోటు



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : విశ్రాంత ఉద్యోగి మాదిగ ఉద్యోగుల సంఘం ఫౌండర్ ట్రెజరర్ వేలమర్తి ఇమ్మాన్యూల్ మృతి మాదిగ ఉద్యోగుల సంఘం కు తీరని లోటు అని కృష్ణ జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దేవరపల్లి విక్టర్ బాబు అన్నారు. నేడు అనగా సోమవారం మధ్యాహ్నం అనారోగ్య కారణాల రీత్యా ఇమ్మాన్యూల్ హఠాన్మరణం చెందారని తెలిపారు. గతంలో ఎమ్మార్పీఎస్ పిలుపు మేరకు అనేక పోరాటాల్లో ఇమ్మాన్యూల్ కీలకంగా వ్యవహరించారు అని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో దళిత వర్గాలకు ఆయన సేవలు స్ఫూర్తిదాయకామేనన్నారు. ఇమ్మాన్యూల్ కుటుంబానికి ఎమ్మార్పీఎస్ ఎం.ఈ.ఎఫ్ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. దేవరపల్లి విక్టర్ బాబు అధ్యక్షులుమాదిగ ఉద్యోగుల సంఘం –కృష్ణ జిల్లా

# ఇప్పుడు అక్రమమా,
# సక్రమమా ఏమి సమాధానం చెపుతారు?
## గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : గన్నవరం నియోజకవర్గంలో అన్ని చెరువులలో రాత్రిం పగలు ట్రాక్టర్లతో మట్టి తోలుతున్నారు. తట్ట మట్టి కూడా చెరువుల నుండి బయటకు పోనియనని అన్నా స్థానిక యం ఎల్ ఏ యార్లగడ్డ వెంకట్రావ్ ఇప్పుడు ఏమి సమాధానంచెపుతారు. గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి ప్రశ్నిస్తున్నాను. అని అన్నారు. ఆమే మాట్లాడుతూ గతంలో మాజీ శాసన సభ్యులు వల్లభనేని వంశీ మోహన్ టైంలో మట్టి తోలుకుంటే కోట్లు రూపాయలు దుర్వినియోగం చేసారు అన్నారు. ఇప్పుడు ఏమనాలి మిరే చెప్పాలి ఈ నియోజకవర్గంలోని ప్రతి ఓటర్ మిమ్ములను మీ కూటమి ప్రభుత్వాన్ని అడిగే హక్కు ఉందని గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణిగా తెలియ జెస్తున్నాను అని అన్నారు. అందులో వాస్తవం ఉంటే ఎవరికైనా సమాధానం చెప్పుతారు. వాస్తవం లేనప్పుడు చెప్పారు. దాటా వేస్తారు. ఆ దాట వేతలో భాగంగానే వంశీపై పెట్టిన కేసులు కూటమి ప్రభుత్వం మే నని నేను సిద్ధం అంటే నా స్థాయి వారికి అయితేనే చెపుతాను అనటం కరెక్టని మీరు అనుకుంటే ప్రజలు గమనిస్తున్నారు. అలాగే నేను అప్పుడు ఏ పార్టీలో ఉన్నాను అని అన్నారు అయితే మీరు ఏ పార్టీలో ఉన్నారు అని నేను మీకు లాగా అడగను. ప్రజలందరికి తెలుసు ఎందుకంటే జగన్ సీటు ఇస్తే మీరు ఏ పార్టీలో ఉండే వారో నియోజకవర్గ ప్రజలందరికి తెలుసు. మీకుసీటు ఎందుకు ఇవ్వలేదో అప్పుడే ప్రజలకు అర్ధ మైంది. స్థాయిని గూర్చి మీరు అన్నారు కనుక చెపుతున్నాను. నేను 1999 లో గన్నవరం నియోజకవర్గం నుండి పుచ్చలపల్లి సుందరయ్య గారి తరువాత జాతీయ పార్టీ సి పి యం నుండి ఎమ్ యల్ ఏ గా పోటీ చేసాను అప్పుడు టీ డి పి, బి జె పి, కాంగ్రెస్,పార్టీలుపోటీ చేసాయి అడిగి తెలుసుకొండి. నేను మా గన్నవరం నియోజకవర్గం లోనే కాదు మహిళ ఉద్యమంలో ఉమ్మడి జిల్లా మహిళ సంఘనికి ప్రధాన కార్యదర్శిగా,అధ్యక్షులుగా మూడు పర్యాయాలు 30 సంవత్సరాలు 50 మండలాల్లో పని చేశాను అప్పటిలో నాపై టీడిపి టైమ్ లో ప్రజా ఉద్యమాలు కేసులు పెట్టారు లాటి ఛార్జిల భాధితురాలునే, నేను 2012 నుండి పార్టీలో సంఘంలో నుండి మాని వేసాను. 2014 నుండి వైస్సార్సీపీ అభిమానిగా ఉన్నాను. నన్ను చులకనగా మాట్లాడటం అంటే నేను అడిగిన దానికి మీ వద్దా సమాధానంలేఖ నా స్థాయి పేరుతో తప్పుకున్నారు. మీ పార్టీనాయుకులు మాత్రం కూటమి ప్రభుత్వం మే పెట్టింది అక్రమం కాదు సక్రమే నని నాకు కౌంటర్ ప్రకటన చేసారు. వారికి అభినందనలు కూడా తెలియ జేశాను. ఇప్పటికైనా ఇప్పుడు చెరువులలో మట్టి తౌలటం అక్రమామా లేక సక్రమమా ప్రజలకు తెలపలని అడుగుతున్నాను. అలాగే గన్నవరం లోని పానకాల చెరువులో మట్టితోలిన వారిని కేసులు పెట్టకుండా మీ వద్దా తిప్పుటకుంటున్నారా లేదా, బాపులపాడు దొంగ ఇల్లా పట్టాల అక్రమ కేసులో వంశీ,రంగా గార్లను మాత్రమే జైలుకు పంపారు మిగిలిన వారు టీడిపి అని ప్రజలకు తెలుసు వారిని మీవెంట తిప్పుకుంటున్నారా లేదా,తెలపలనికోరుతున్నాను. చట్టం అందరికి సమానం చట్టం కూటమికి చుట్టం కాదు అని ప్రజలకు తెలియ జెస్తున్నాను. ప్రతి సమస్య మీద ప్రశ్నించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ
# ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) :వితరణ దాతలు గన్నమనేని పూర్ణచంద్ సన్నాఫ్ శ్రీనివాసరావు పెదపాలపర్రు వాస్తవ్యులు స్పందన మానసిక వికాస కేంద్రం దావాజీ గూడెం పాఠశాలకు 32 ఇంచెస్ టీవీ మరియు బి కే ఆర్ వృద్ధాశ్రమము గన్నవరం నకు ఒక ఫ్రిడ్జ్ ను వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణమూర్తి కార్యదర్శి కర్రా వరప్రసాద్ సంయుక్త కార్యదర్శి వీసం ప్రసాదరావు కోశాధికారి పొట్లూరు రామకృష్ణారావు ఈసీ సభ్యులు సయ్యద్ లాల్ మోటమర్రి శేఖర్ వివి కృష్ణమోహన్ ముక్కామల సుబ్బారావు వడ్లమూడి వెంకటేశ్వరరావు కనకాల వెంకటేశ్వరరావు ఇతర సభ్యులు పాల్గొన్నారు అనంతరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నమనేని పూర్ణచంద్ ని సత్కరించడమైనది.

# పిఆర్ కె ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థిని
# విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు ఉచిత పంపిణీ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : పి ఆర్ కె ఫౌండేషన్ వర్ధిల్లాలి”

విద్యార్థినీ విద్యార్థుల నినాదాలుకృష్ణాజిల్లా, గన్నవరం గ్రామంలో, గ్రామ పంచాయితీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, వల్లూరి చక్రవర్తి (టోనీ) నిర్వహణలో స్థానిక దళితవాడలో... పి ఆర్ కె ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఆఫ్రికా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పి ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ పారా రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో, నారా లోకేష్ బాబు ఆశయాలతో తన వంతు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో పి ఆర్ కె ఫౌండేషన్ నెలకొల్పడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ‘%ా%4’ (పీపుల్, ప్రాఫిట్, ప్లానెట్, పార్టనర్‌షిప్) ఆదర్శంగా, యువ నాయకులు లోకేష్ బాబు ఆశయాలతో పేద, బడుగు, బలహీన వర్గాల నిరుపేదలకు, విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సేవ చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. సహాయాన్ని ఇచ్చే వారి కంటే,ఆ సహాయం తీసుకునేవారు గొప్పవారని”.,మీరు కూడా బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకుని పేద ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు ఇలాంటి సేవలు చేయాలని విద్యార్థులకు పారా రామకృష్ణ హితువు పలికారు. అంతేకాకుండా., నేను నా జీవితాన్ని మొదలు పెట్టినప్పుడు నేను శూన్యం (జీరో) అని, మీలాగా నేను కూడా ఎంతో కష్టపడి, ఇష్టంతో చదివి, ఈ విధంగా పేద ప్రజలకు, విద్యార్థులకు నా వంతు సహాయం, సేవా కార్యక్రమాలు చేసే స్థాయికి వచ్చానని, మీరు కూడా మీ జీవితంలో విజయం సాధించి ప్రజా సేవలో ఎదగాలని ఆయన విద్యార్థులకు వివరించారు. అధిక మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదు బహుమతులుఈ కార్యక్రమంలో భాగంగా ప్రధమ, ద్వితీయ, తృతీయ శ్రేణులలో ఉత్తీర్ణులైన పదవ తరగతి విద్యార్థులకు ప్రధమ బహుమతి తిరివీధి ప్రజ్వల్ 2000, ద్వితీయ బహుమతి చదువుల కీర్తన 1500, తృతీయ బహుమతి తిరివీధి లహరి 1000 రూపాయల చొప్పున పి ఆర్ కె ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు పారా రామకృష్ణ నగదు బహుమతులను ప్రధానం చేశారు. ఈ విధంగా నగదును బహుమతులుగా ఇవ్వడం ద్వారా మిగిలిన విద్యార్థులు,తాము కూడా ఇలాంటి బహుమతులను గెలుచుకోవచ్చు అనే ఉత్సాహంతో బాగా చదివి మంచి మార్కులతో విజయం సాధిస్తారనే అభిప్రాయాన్ని పి ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ పారా రామకృష్ణ వ్యక్తపరిచారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవగన్నవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువు ద్వారానే సమాజంలో వెలుగును తీసుకొస్తారని, సమాజ,సామాజిక సేవ చేసే ఆలోచన కలుగుతుందని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా ప్రస్తుత కాలంలో,ఈ రోజున కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా పి.ఆర్.కె ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేయడమే కాకుండా., పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులకు నగదును బహుమతులుగా ప్రధానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆమె హర్షం వ్యక్తపరిచారు. ప్రతి విద్యార్థి చదువు ద్వారా మాత్రమే అభివృద్ధి చెందుతారుఅత్యంత పేదరికంలో ఉన్నవారు కూడా కేవలం చదువు ద్వారా మాత్రమే అభివృద్ధి చెందుతారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరాలంటే ఒక్క విద్యుత్ ద్వారా మాత్రమే పేద దళితుల దిశా దశ మారుతుందని దళిత నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు వెల్లడించారు. అదేవిధంగా గన్నవరం నియోజకవర్గంలో పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఎంతో దాతృత్వంతో సేవలందిస్తున్న పి ఆర్ కె ఫౌండేషన్ అధినేత పారా రామకృష్ణకు కృతజ్ఞతలతో కూడిన అభినందనలు ఆయన తెలిపారు. గన్నవరం,దళితవాడ పెద్దలు కలపాల బుల్లియ్య మాట్లాడుతూ దళిత వాడలోని పేద విద్యార్థులకు తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ఎం ఈ ఎఫ్ ఇంచార్జ్ దేవరపల్లి ఏసుబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, గన్నవరం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు అనే జ్యోతి, మల్లీశ్వరి, గ్రామ దళితివాడ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొనగా., అందరూ కలిసి ఏకకంఠంతో “పి ఆర్ కె ఫౌండేషన్ వర్ధిల్లాలి” అరే నినాదాలతో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# కోడేబోయిన బాబి
# తల్లి సీతారామాంజమ్మ దిశ కర్మ సందర్భంగా శ్రద్ధాంజలి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : కోడేబోయిన బాబి తల్లి సీతారామాంజమ్మ దిశ కర్మ సందర్భంగా ఆమె చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నాయకులు గన్నవరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన్ రావు గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గరికపాటి శివశంకర్ రిటైర్డ్ రవాణా శాఖ కమిషనర్ జి ఆర్ రవీంద్రనాథ్ ఎంపీపీ వై నగేష్ నక్క గాంధీ వంగవీటి శ్రీనివాస్ ప్రసాద్ కొల్లా ఆనంద్ కుమార్ గుండపనేని ఉమా వరప్రసాద్ ఎంపీటీసీలు అమృతపల్లి సూర్యనారాయణ దోసరి నిర్మల పడకల కోటేశ్వరరావు మాజీ సర్పంచులు పిల్ల రామారావు సర్పంచ్ లంక అజయ్ కుమార్ గూడవల్లి రత్న సుధాకర్ తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పి ఫోర్ లోభాగస్వాములను గుర్తించాలి : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి.ఫోర్ పథకంలో పారిశ్రామికవేత్తలు,ఎన్నారైలు, స్వచ్ఛంద సేవకులను భాగస్వాములు చేయడంతో పాటు ఈ పథకం పట్ల ఆసక్తిగలవారిని గుర్తించాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులకు సూచించారు. గన్నవరం ఎండివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను సోమవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్ గా ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో అధికారులతో కలిసి యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. అనంతరం విజన్ యాక్షన్ ప్లాన్ పై అధికారులకు యార్లగడ్డ దిశా నిర్దేశం చే స్తూ జనవరి నియోజకవర్గంలో పి.4 సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. లబ్ధిదారులను గుర్తించడంతో పాటు బంగారు కుటుంబాలను, ఔత్సాహితులను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. సమాజంలో మార్పు తెచ్చేందుకు ఈ ఫోర్ పథకాన్ని తీసుకువచ్చామని తెలిపారు. పేదరికం నిర్మూలించేందుకు ఈ పథకం చక్కగా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ని అభివృద్ధి చేయడంలో చంద్రబాబును మించిన నాయకుడు లేదని ఎప్పటికైనా అభివృద్ధి పథకాలను ప్రారంభించిన ఆయన కొత్తగా ప్రవేశపెట్టిన ఈ పథకం విజయవంతం అవుతుందన్న నమ్మకాన్ని యార్లగడ్డ వ్యక్తం చేశారు. గన్నవరం నియోజకవర్గం లో పరిశ్రమలు ఏర్పాటుకు అనుకూల వాతావరణ ఉందని, రాబోయే రెండేళ్లలో పూర్తిస్థాయిలో పరిశ్రమ ఏర్పాటు అవుతాయని భరోసా ఇచ్చారు. అన్ని రంగాల్లో గన్నవరాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. కూటమి నాయకులు, ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేసి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు కలిసికట్టుగా ముందుకు రావాలని ఈ సందర్భంగా వెంకట్రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు ఎండివోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యోగా ద్వారా మానసిక, ఆరోగ్య లాభాలు

### ప్రతి ఒక్కరూ యోగా చేయడం అలవర్చుకోవాలి - ఎరిక్షన్ బాబు




ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలో యోగా వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని బంగ్లా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.



కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ నందు మానవహారం ఏర్పాటు చేశారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... యోగా చేయడం ద్వారా మానసిక రుగ్మతలు తొలగుతాయని, ప్రజలంతా సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు యోగా చేయడం అలవరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ హర్ష ఇండియన్ హైస్కూల్ విద్యార్థి తాటి శివ ఇందుకు ఘన సన్మానం



దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం 2024-2025 విద్య సంవత్సరంలో పెద్ద దోర్నాల మండలం లో శ్రీ హర్ష ఇండియన్ పాఠశాల విద్యార్థి అయినా తాటి శివ ఇందు (577) 10వ తరగతిలో అత్యధిక మార్కులు సా ధించిడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన "షైనింగ్ స్టార్" అవార్డు కి తాటి శివ ఇందు ఎంపిక అవ్వడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థిని ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ. తమీమ్ అన్సారియ మరియు గొట్టిపాటి రవి కుమార్ (విద్యుత్ శాఖ మంత్రి) చేతులు మీదిగా "షైనింగ్ స్టార్" అవార్డు,గోల్డ్ మెడల్ తీసుకోవడం జరిగింది.శ్రీ హర్ష ఇండియన్ పాఠశాల కరెస్పాండంట్ మల్లికార్జున సార్ గారు మరియు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.

# యోగాంధ్ర కార్యక్రమం




దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం లో యోగా వారోత్సవాలు కార్యక్రమంలో దోర్నాల మండలంలో నటరాజ్ సెంటర్లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు యోగా చేయడం ద్వారా మానసిక రుగ్మతలు తొలగుతాయని, ప్రజలంతా సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు యోగా చేయడం అలవరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి రాష్ట్ర టి యెన్ టి యు సి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి షేక్ మంజూర్ ఈదర మల్లయ్య దొడ్డ శేషాద్రి మరియు దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు

## తల్లిదండ్రులు పిల్లలలో ఉన్న కళల్ని ప్రోత్సాహించాలి... అకాడమీ డైరెక్టర్ చిప్పకుర్తి శ్రీనివాస్...



మంచిర్యాల జిల్లా, శుభోదయం న్యూస్ : చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మే ఒకటవ తేదీ నుండి జూన్ ఎనిమిదవ తేదీ వరకు వేసవి ఆర్ట్, క్రాఫ్ట్ శిక్షణ తరగతులు నిర్వహించారు. వేసవి సెలవుల్లో చిన్నారులకు చిత్రకళలో మెళకువలు నేర్పించేందుకు ఈ తరగతులు నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసి చిన్నారులకు చిత్రకళలో మెళకువలు నేర్పించి, వాళ్ళల్లో ఉన్న కళల్ని బయటికి తీయడం చాలా సంతోషము అని అన్నారు... ఇప్పటికే చాలా మంది పిల్లలు మా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తీసికొని చిత్రకారులుగా రాణిస్తున్నారని, ఫైన్ ఆర్ట్స్ కోర్సులు చేసేందుకు మా అకాడమీలో శిక్షణ తీసుకుంటున్నరని అన్నారు. నాకు నచ్చిన విద్యను ఇలా పంచడం సంతృప్తిగా ఉంది అని అన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన చిన్నారులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వివేకవర్ధిని డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డా,, చంద్రమోహన్, అతిథులుగా ప్రముఖ చిత్రకారులు కంకణాల సత్యనారాయణ, ఎర్రబెల్లి యాదగిరి, మైదం మల్లేష్, డా,సాగంటి మంజుల మరియు చిప్పకుర్తి స్వప్న రాజు, శీరీష, అనిత, వెన్నెల, సాగర్ చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు... ఈ కార్యక్రమంలో చిన్నారుల క్రాఫ్ట్ వర్క్ లు అందరిని అలరించాయి.

## బిజెపి కార్యవర్గ సమావేశం 1వ వార్డు కార్యవర్గం నియామకం



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జూన్ 9 : భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని, బిజెపి 1వ వార్డు అధ్యక్షులు జైపాల్ రాకేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ 1వ వార్డు మొదటి నూతన కార్యవర్గ సమావేశాన్ని, బోయిన్ పల్లి బాపూజీ నగర్ లోని 1వ వార్డు అధ్యక్షులు జైపాల్ రాకేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యవర్గ సమావేశం ఇన్ చార్జ్ టోపీ శంకర్, హాజరై మాట్లాడారు. బిజెపి బూత్ కమిటీ సభ్యులు మరియు కార్యవర్గ సభ్యులకు బిజెపి చేస్తున్న అభివృద్ధి పనుల గురించి, నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన గురించి తెలియజేశారు. జైపాల్ రాకేష్ మాట్లాడుతూ... ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలైన గరీబ్ కల్యాణ యోజన, డిజిటల్ ఇండియా, విశ్వకర్మ లోన్స్ తదితర పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి భారతమాత, శ్యామ ప్రసాద్ ముఖర్జీ, మరియు పండిత్ దీన్ దయల్ ఉపాధ్యాయ చిత్రపటాలకు పూలమాలలు సమర్పిస్తూ, వందేమాతరం ఆలాపనతో మొదలైన సమావేశం, జనగణమన ఆలాపనతో ముగింపు చేశారు. బోయిన్ పల్లి 1వ వార్డు వార్డు బిజెపి నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. బిజెపి 1వ వార్డు అధ్యక్షులు జైపాల్ రాకేష్, ఉపాధ్యక్షులుగా అకీమ్ కిషన్ యాదవ్, పోర్ల నరేష్, అంజన్ కుమార్



యాదవ్, దామా శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా సునీత యాదవ్, ఏ. గోవింద్ రాజ్ యాదవ్, కార్యదర్శులుగా శాంతి భాయ్ ముదిరాజ్, ఆనంద్ గౌడ్, వి.కె ప్రదీప్, మనోజ్ యాదవ్, కోశాధికారిగా నామాజీ దత్తాత్రేయ లను నియమించారు. నూతన కార్యవర్గానికి అధ్యక్షులు జైపాల్ రాకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాయల్ కుమార్, మహంకాళి జిల్లా కార్యవర్గ సభ్యులు చిలువేరు సంతోష్, మహిళా మోర్చా నాయకురాలు ధామ్యంతి, అనిత, తులసి, సీనియర్ నాయకులు ఓం ప్రకాష్ యాదవ్, అరవింద్, అభిగ్యాన్, తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ చెరువు సుందరికరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జూన్ 9: కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నచోటనే ఎక్కువ నిధులు ఇస్తున్నారని, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న చోట నిధులు ఇవ్వకుండా అడ్డంకులు సృష్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కూకట్ పల్లి నియోజకవర్గం బోయిన్ పల్లి డివిజన్ లో హస్మత్ పేట్ చెరువు సుందరీకరణ పనులను, జిహెచ్ఎంసి అధికారులు, కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్ తో కలిసి పరిశీలించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... నెలకు జిహెచ్ఎంసి నుంచి వచ్చే



60 లక్షల రూపాయల నిధులు మాత్రమే ఇస్తున్నారని, నియోజకవర్గ అభివృద్ధికి 30 కోట్ల రూపాయలు అవసరం ఉండగా ఎన్నోసార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకవెళ్లిన ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఎమ్మెల్యే కృష్ణారావు వాపోయారు. ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఎమ్మెల్యే కృష్ణారావు హెచ్చరించారు. అధికారులు ఏ పని చేయమన్న నిధులు లేవని చెబుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి అభివృద్ధి జరగలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేటాయించిన నిధులతోనే అంతంత మాత్రమే అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. తదనంతరం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో వారి నివాసంలో ఏర్పాటుచేసిన జిహెచ్ఎంసి అధికారులు, వివిధ కాలనీల ప్రజలతో రివ్వు మీటింగ్ నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణారావు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిహెచ్ఎంసి అధికారులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రే జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, మన్నే ఉదయ్ యాదవ్, సయ్యద్ ఇజాజ్ బాయ్, ఇర్ఫాన్ బాయ్, మేకల హరినాథ్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, మేరాజ్ భాయ్, పోచయ్య, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి పోచమ్మ ఆలయ 15వ హార్షికోత్సవ వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్, భానుక నర్మదా మల్లికార్జున్, జంపన్న ప్రతాప్ తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,





(శుభోదయం న్యూస్ ), జూన్ 9: కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్ పల్లి, బాపూజీనగర్ లోని శ్రీ దేవి పోచమ్మ ఆలయ 15వ వార్షికొత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన అభిషేకం, తీర్థప్రసాద వితరణ, అన్నదానం కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్, బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి, సహకరించాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ప్రతి అమావాస్యకు అన్నదానం నిర్వహిస్తున్నందుకు, ఆలయ 15వ వార్షికొత్సవ సందర్భంగా, ఆలయ కమిటీ సభ్యులను జంపన ప్రతాప్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్ చార్జ్ అజిత్ కళ్యాణ్, కంపెల్లి శ్రీకాంత్, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు బట్టు శంకర్, సంపత్ కుమార్, కనకరాజు, రాము, బాలకృష్ణ, నాగరాజు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### నీల నాగరాజుబీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శు భోదయం న్యూస్), జూన్ 9: సభావత్ వినోద్ నాయక్ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు..జిల్లా లో ఉన్నటువంటి ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీతోపాటుప ుస్తకాలు,యూనిఫార్మ్,షూస్,టై,బెల్టూ అంటూ విచ్చలవిడిగా అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నాయి.విద్యాహక్కు చట్టం ప్రకారం నిబంధనలకు అనుగుణంగా తక్కువ ధరలకు అమ్మాల్సిన పుస్తకాలని,ధనార్జనే ధ్యేయంగా అధిక ధరలకు విక్రయిస్తూ బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయి.అనుమతులు లేని పాఠశాలలు సైతం కొత్త అడ్మిషన్లు తీసుకుంటూ పుస్తకాలు విక్రయిస్తున్నా కూడా విద్యాశాఖాధికారి చోద్యం చూస్తున్నారన్నారు. పాఠశాలల యాజమాన్యాలు బయట షాపుల్లో మాట్లాడుకొని వారి చేత విక్రయిస్తు,విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి అక్కడికే పంపిస్తున్నారు . కలెక్టర్ విద్యాశాఖాదికారి ని పిలిచి అడిగితే వారు బయట అమ్ముతున్నారని,విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి మాకు కంప్లైంట్ ఇవ్వలేదని నిర్లక్ష్యపు సమాధానం చెపుతున్నారు. నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్నపాఠశాలలపై,విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందేపుస్తకాలు,యూనిఫార్మ్ అధిక ధరలకు విక్రయిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం ప్రధానకార్యదర్శి ఎస్.దయాకర్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామానికి చెందిన సోలిపురం నర్సిరెడ్డి తండ్రి ముత్యం రెడ్డి తన వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో తొర్రూర్ టు వలిగొండ రోడ్డు మీద వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని వెంటనే హైదరాబాద్ లోని సాయి సంజీవిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని కుమారుడు సోలిపురం నరేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై వి యుగంధర్ తెలిపారు.

# రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో రక్తదాన శిబిరం

### రక్తదానం చేసిన వారిని అభినందించిన అదనపు కలెక్టర్ కమిషనర్ జె. అరుణశ్రీ



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): వంద రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరం లో రామగుండం ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి ఆద్వర్యంలో రక్తదాన శిబిర నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఈ సంధర్భంగా 30 మంది రక్తదానం చేశారు . రక్త దానం చేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తో పాటు మున్సిపల్ సిబ్బంది చంద్రా రెడ్డి , శంకర్ స్వామి , సాయిరాం , రాజ్ కుమార్ , రవితేజ , శ్రీ పాల్ , కిరణ్ , యుగాంత్ , శ్రావణ్ , మధు , శ్రీ కాంత్ , కోటయ్య , సత్యనారాయణ తో పాటు కా%శీ%ట్రాక్టర్లు గంగరాజు , తేజ , మెరుగు రాజేష్ , పాత్రికేయులు వాసు ఉన్నారు. రక్తదానం చేసిన వారిని అదనపు జిల్లా కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ అభినందించడం తో పాటు ప్రశంశా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అమూల్ , స్వాతి , స్టాఫ్ నర్స్ సాయి వర్షిణి , లాబ్ టెక్నీషియన్ రాజు, తడితరులు పాల్గొన్నారు.




## ఘనంగా "అమ్మ నాన్నకు ప్రేమతో" కార్యక్రమం..!

### బిజెపి రామగుండం ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్ ): రామగుండం నియోజకవర్గంలో పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను గౌరవించేందుకు "అమ్మ నాన్నకు ప్రేమతో" అనే బృహత్తర సత్కార కార్యక్రమాన్ని బీజేపీ రామగుండం ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఈ రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల కరస్పాండెంట్లకు మేమెంటోలు అందజేసి, శాలువాతో సన్మానించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల పాదాలకు పూలు చల్లించి పాదాభివందనం చేయడం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమ్మ ఇచ్చిన జీవం, నాన్న ఇచ్చిన ధైర్యం, గురువులు ఇచ్చిన జ్ఞానం నా ఈ విజయం"అనే ట్యాగ్‌లైన్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరిని భావోద్వేగానికి గురిచేసింది. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, తల్లిదండ్రులు, గురువులు, విద్యాసంస్థకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను సన్మానించడం అనేది చదువుల తల్లిని సత్కరించినట్లే అన్నారు. గతంలో కూడా ఇలాగే అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గౌరవించడం జరిగిందని ఇప్పుడు కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ముస్కుల భాస్కర్ రెడ్డి, పిడుగు కృష్ణ, తడగొండ నర్సన్న బిజెపి మండల అధ్యక్షులు ఉరగొండ అపర్ణ ,మిట్టపల్లి సతీష్, బోడకుంట సుభాష్,మరియు నాయకులు ,కోడూరి రమేష్, అందె రాజకుమార్ చారి, జక్కన,బాలు,కళ్యాణ్,కుడుముల సంజీవ్,సిలువేరి అంజి,కండే సాగర్,జక్కుల ప్రవీణ్,పద్మ, ఏసు లత తదితరులు పాల్గొన్నారు.



## టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా తోకల రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఈసంపల్లి రాజేందర్ ఎన్నిక




గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): తేదీ 08:06:2025 నాడు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ పెద్దపెల్లి జిల్లా ప్రథమ మహాసభలో అధ్యక్షులుగా తోకల రమేష్, కార్యదర్శిగా ఈసంపల్లి రాజేందర్, గౌరవ అధ్యక్షులు గా గుజ్జుల సత్యనారాయణ రెడ్డి ఎన్నిక కావడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా గూడూరి వైకుంఠం, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య సహాయ కార్యదర్శిగా ఆడెపు శంకర్, పుల్లూరి నాగభూషణం, తూళ్ల శంకర్, కోశాధికారిగా ఇనుగాల రాజేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బుషిపాక దేవయ్య, మాటేటి పోషం, కలువల రాయమల్లు, కార్యవర్గ సభ్యులుగా మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, చిలుక రాజు, జి నరేష్ లతో మొత్తం 17 మందితో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహాసభ ఈ క్రింది తీర్మానాలను చేయడం జరిగింది. 1) మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్ ను తక్షణమే నిలిపివేయాలి. 2) స్కీం వర్కర్ లందరికీ కనీస వేతనాలు చట్టప్రకారం హక్కులు అమలు చేయాలి. 3) రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ చేయకుండా నిలిపివేసిన జీవోలను వెంటనే గెజిట్ చేయాలి. 4) పెద్దపెల్లి జిల్లా పరిధి కార్మికులందరిని బి గ్రేడ్ పరిధిలోకి చేర్చి బి గ్రేడ్ వేతనాలను అమలు చేయాలి. 5) నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే నిలిపివేయాలి. 6) పని గంటల పెంపు, అధిక పని భారాన్ని వెంటనే నిలిపివేయాలి. జూన్ 20, 21 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని పెద్దపల్లి జిల్లా మహాసభ కార్మిక వర్గానికి పిలుపునిచ్చింది.



## సుప్రీంకోర్టు రూల్స్ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు సమాన పనికి సమాన వేతనం వెంటనే చెల్లించాలి




రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి,(శుభోదయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు అసంఘటిత కార్మికులకు సమనప్పనికి సమాన వేతనం చెల్లించాలని గౌరవ సుప్రీంకోర్టు తీర్పునిచ్చి రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్డర్ పాస్ చేసిన రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని వెంటనే కోర్టు ఆర్డర్ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని నాలుగు నెలల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించారని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పూసల రమేష్ హాజరై మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు 4 నెలల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు సుప్రీంకోర్టు తూర్పు ప్రకారంగా వేతనాలు పెంచకపోతే భవిష్యత్తు ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓదెల రమేష్ సీహెచ్ తిరుపతి పాఠకులకు కళావతి రాధమ్మ ఈ పద్మ భాగ్య ఎండి ఎరిగాన కాసర్ల పద్మ మున్నాబి తదితరులు పాల్గొన్నారు.




## కృష్ణంరాజు, కొమ్మినేనిపై చర్యలు తీసుకోవాలి : మహిళా నాయకులు




ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వి రవణమ్మ అధ్యక్షతన సాక్షి జర్నలిస్ట్ లు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాస్ అమరావతి మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సాక్షి దినపత్రికను తగులబెట్టారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూరు మండలం దామరంచ గ్రామంలో షేక్ సత్తార్ ఇంటి నిర్మాణానికి బీర్కూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని శంకర్ మార్కౌట్ చేశారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అదేలా చూస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రెటరీ సుజాత, డిసిసి కార్యదర్శి కాంత్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేదరి లక్ష్మి , నారాయణ, హైమద్,నవ్వేదిన. పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పూజారి సుంకన్నకు యువత ఆర్థిక సహాయం....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోనే చేన్నంపల్లి గ్రామానికి చెందిన పూజారి సుంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో చెన్నంపల్లి యువత అనే గ్రూపు వారు రూ 18 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రాజేంద్ర ప్రసాద్ గౌడ్, జయ చంద్ర గౌడ్, లు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన పూజారి సుంకన్న రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో గ్రామంలోనే యువత అంతా కలిసి 18000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందివ్వడం జరిగిందన్నారు. ఇలా యువత ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ చౌదరి, డీలర్ శ్రీనివాసులు, ఉరుకుంద గౌడు, తదితరులు పాల్గొన్నారు.

## రావుస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు షైనింగ్ స్టార్ 2025 ప్రతిభ పురస్కారాల అవార్డుల పంట




నంద్యాల రిపోర్టర్ /మోహన్ (శుభోదయం న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అందించిన షైనింగ్ స్టార్స్ 2025 ప్రతిభా పురస్కారాలలో నంద్యాల జిల్లాలో ఇంటర్ విభాగములో రావూస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధికంగా నలుగురు ప్రతిభా పురస్కారాలు అందుకున్నారని కళాశాల చైర్మెన్ ఎ.యం.వి.అప్పారావు మరియు డైరెక్టర్ ఎ.మోనిచంద్ర తెలిపారు. 1. ఎ. మంజులత 991 (బైపిసి), 2. సి. రవితేజ 989 (ఎంపిసి), 3. ఎం. వైష్ణవి 983 (బైపిసి), 4. డి. సుమంత్ 977 (ఎంపిసి). ఈ అవార్డ్ తో పాటు నగదు బహుమతి 20,000 ఇచ్చిన ప్రభుత్వానికి మరియు జిల్లా కలెక్టర్ కి జిల్లా డి.ఐ.ఇ. ఒ.కి కళాశాల యాజమాన్యం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు విద్యార్థిని విద్యార్థులను మరియు తల్లిదండ్రులను అభినందించారు.

# వ్యాఖ్యాత, గాయకులు, తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2023 గ్రహీత రంయ్యాల శ్రీధరాచార్యులకు.....

### ప్రైడ్ ఆఫ్ తెలంగాణ ఆచీవర్ అవార్డు




హైదరాబాద్, శుభోదయం న్యూస్: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ సహకారంతోతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భములో హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ప్రగతి ఫౌడేషన్ వారి ఆధ్వర్యాన జరిగిన కార్య క్రమం లో వరంగల్ నగరానికి చెందిన ప్రముఖ వ్యాఖ్యాత గాయకులు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2023 గ్రహీత రంయ్యాల శ్రీధరాచార్యుల ను కార్య క్రమ ముఖ్య అతిథి సినినటులు బాబుమోహన్ చేతుల మీదుగా ప్రైడ్ ఆఫ్ తెలంగాణ ఆచీవర్ అవార్డు అందచేసి సత్కరించింది. ఫౌండేషన్ చైర్మన్ వల్లూరి శ్రీనివాస రాజు అధ్యక్షతన జరిగిన కార్య క్రమానికి అతిథులుగా మల్కజ్ గిరి అడిషినల్ డిసిసి వెంకట రమణ,మాజీ పార్లమెంట్ సభ్యులు సముద్రాల వేణుగోపాలచారి,ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర, సంఖ్య శాస్త్ర నిపుణులు దైవ శర్మ, సిని నటులు దొరై స్వామి రాజు ఫౌండేషన్ మహిళ అధ్యక్షురాలు కాచే క్రిష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి క్రిష్ణ వేణి,శ్రీధరాచార్యులు వ్యాఖ్యాత లుగా వ్యవహరించినారు. తనకు ఈ అవార్డు అందచేసిన సంస్థ చైర్మన్ శ్రీనివాస రాజు కు ,ముఖ్య అతిథి బాబు మోహన్ ,అతిథులకు హృదయపూర్వక ధన్య వాదములు తెలియ చేశారు. ఇంతకు ముందు శ్రీధరాచార్యులు నారా చంద్ర బాబు నాయుడు,అక్కినేని నాగేశ్వర రావు,సి.నారాయణ రెడ్డి, సినిహీరో సుమన్,కోదండరామ్ ప్రముఖుల చేతుల మీదుగా సన్మానాలు పొందిన శ్రీధరాచార్యులు ఇప్పటి వరకు రెండు వందలకు పైగా అవార్డులు అందుకొని ఐదు వందలకు పైగా సన్మానాలు పొందారు. శ్రీధరాచార్యులు ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే కాకుండ ఢిల్లీ, సూరత్,బెంగళూరు లో తెలుగు వారి కార్య క్రమాలలో పాల్గొన్నారు. వీరు పాడిన బడిబాట పాట "రారా బడికి రా" పాట రెండు తెలుగు రాష్ట్రాల లో బహుళ ప్రాచుర్యం పొందింది. విద్యారంగంలో వీరి సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తో 2023 లో సత్కరించింది. శ్రీధరాచార్యులు వరంగల్ నగరంలోని పోచమ్మ మైదానం దగ్గర ఎల్ బి నగర్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలీ లో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఆనేక సాంస్కృతిక సంస్థలు నిర్వహించిన అనేక కార్య క్రమాలను తన మాట పాటతో అహ్లాద పరుస్తు ఉంటారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండే రంయ్యాల శ్రీధరాచార్యులు మరెన్నో అవార్డులు,సన్మానాలు పొందాలని మనస్ఫూర్తి గా కోరుకుందాం.

## జీలుగుమిల్లిలో నిర్వహించిన 'యోగంధ్రా'ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి




జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండల కేంద్రంలోని సోమవారం'యోగాంధ్ర'ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. జీలుగుమిల్లి ప్రధాన కూడలి నుండి స్థానిక తాసిల్దార్ కార్యాలయం వరకు యోగా కు సంబందించిన స్లోగన్లతో ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి యోగా పై అవగాహనా కోసం రాష్ట్ర ప్రభుత్వం నెల రోజులు కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. నేటి మానవాళికి యోగా చాలా ముఖ్యమని యోగా చేయటం వలన మానవ శరీరం లో అన్ని అవయవాలు సమృద్ధిగా పనిచేస్తాయని దీనితో మనిషి చాలా ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించడంతో పాటు మానసిక ప్రశాంతత కలిగి ఉంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము, సర్పంచ్ చిర్రి జగదాంబ, ఎంపిపి కొర్సా పోచమ్మ, సిఐ వెంకటేశ్వరావు, పంచాయతి కార్యదర్శి అశోక్, తాటియాకులగూడెం సర్పంచ్ వనమా రాంబాబు, గంధం వెంకటేశ్వరావు, అంకంపాలెం ఎంపిటిసి నాలి శ్రీను, తాసిల్దార్ ఉదయ్, ఎంపీడీవో నిఖిల్, వెలుగు ఏపీఎం జాన్సీ, సిసిలు అరుణ, వివో ఏలు గౌతమి, సత్యవతి, ఫరజాన, రాజి, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ లక్ష్మి దేవమ్మ, అంగన్వాడీ టీచర్స్ సరళ, పూర్ణావతి, కూటమి నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు పలు శాఖల అధికారులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఇసుకను కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారుల గురించి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు




(శుభోదయం న్యూస్) : ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధికార కార్యదర్శి బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరావు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడం జరిగింది. చిన్న సన్న కారు రైతులు కార్మికులు పేదలు మధ్యతరగతి వారు కూలి పని చేసుకుని కూలీలు చిన్న ఇల్లు కట్టుకోవడానికి కూడా ఇసుక లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. పూడిక ఇసుక కొనాలంటే అక్షరాల 2500 లేక 3,000. ఈ ఇల్లు కట్టుకోను పేదల దగ్గర ఇసుక వ్యాపారులు డిమాండ్ చేయడం జరుగుతుంది కనుక వీరికి ప్రభుత్వం 500 రూపాయలకే ట్రక్కు పూడిక ఇసుక దొరికే తట్టు ప్రభుత్వ ఇసుక అందించాలని ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ తరపునుండి కలెక్టర్ ని కోరడం జరిగింది దీనిపై పేదలకు న్యాయం చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది మీరు ఇచ్చిన అర్జీ విషయమై అది ప్రభుత్వానికి సంబంధించింది కాబట్టి వారి దృష్టికి తీసుకెళ్తానని సమాధానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధికార కార్యదర్శి కాగిత కోటేశ్వరావు టౌన్ అధ్యక్షులు దేవరపల్లి చెంచుబాబు పాల్గొనడం జరిగింది.

## సభ్యత్వం ఐడీలు పంపిణీ చేస్తున్న గోగని ఆదిశేషు



(శుభోదయం న్యూస్): జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం. కొణిదల పవన్ కళ్యాణ్ అన్న పిలుపుమేరకు రాష్ట్రం మొత్తం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం చేసినవారికి . ఐడి కార్డులు పంపిణీ కార్యక్రమం భాగంగానే గత మూడు రోజుల నుంచి బాపట్ల నియోజవర్గం. పట్టణంలో కూడా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఐడి కార్డులు పంపిణీ చేస్తున్న, జనసేన పార్టీ దివ్యాంగులు జనసైనికుడు గోగన ఆదిశేషు.

## ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మామూలోడు కాదు..
### బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు!



**హైదరాబాద్, :** ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభాకర్ రావు మామూలోడు కాదని, భార్యాభర్తల సంభాషణలను కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్ అని పేర్కొన్నారు. తమ లాంటి అనేక మంది కార్యకర్తల ఉసురు ప్రభాకర్ పోసుకున్నాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిందని.. పథకం ప్రకారమే లొంగిపోయి విచారణకు హాజరయ్యారన్నారు. విచారణలో ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలి అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు ఏ1గా ఉన్న విషయం తెలిసిందే. 'ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మామూలోడు కాదు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్నాడు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యింది. పథకం ప్రకారమే లొంగిపోయి విచారణకు హాజరయ్యారు. విచారణలో ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలి. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డి పైనే కాదు.. నాతో పాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనుడు ఆయన. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమయ్యాయి. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు. భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని ఆయన కల్పించారు' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఎవరి ఆదేశం మేరకు ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు?, ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు, ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అనే విషయాలు తెలియాలి. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. 18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో విచారణ కూడా ముందుకు సాగలేదు?. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలి. ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందే' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ విచారణకు నేడు హాజరయ్యారు. సుమారు 14 నెలల తర్వాత అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన ఏ1గా ఉన్నారు.

## ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ..
### ఆగస్ట్ 15న ఉచిత బస్!



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెడుతూ ముందుకు వెళ్తున్నాం అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తామని తెలిపారు.ఆగస్ట్ 15న ఉచిత బస్ పథకం మహిళలకు అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు అందరూ మనసుపెట్టి పనిచేయాలని, పొలిటికల్ గవర్నెన్స్‌తోనే అభివృద్ధి సాధ్యం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర అమలు చేస్తున్నాం అని సీఎం తెలిపారు. 175 నియోజక వర్గాల యాక్షన్ ప్లాన్ కార్యాలయాల ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ%ొ% 'ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం భారత్. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యం. అలానే రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర అమలు చేస్తున్నాం. డీప్ టెక్‌తో టెక్నాలజీ బాగా పెరిగింది. వాట్సాప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయి. 2 నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సాప్లో ఉంటాయి. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జ్ టూల్స్ అన్ని రెడీగా ఉంటాయి. ఆదాయం పెరగాలి.. అందరూ ఆరోగ్యం, ఆనందంగాఉండాలి. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారు అయింది. 26 జిల్లాల్లో రోడ్ మాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ప్లాన్ రెడీ అయ్యింది' అని చెప్పారు. 'కొన్ని నియోజక వర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుంది. కొన్ని నియోజక వర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయి. కొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ.. ఇలా అందుబాటులో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలి. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. ప్రతి నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. హాస్పిటల్, టూరిజం.. ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలి. ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తున్నాం. ఆగస్ట్ 15న ఉచిత బస్ మహిళలకు అందుబాటులోకి వస్తుంది. సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెడుతూ ముందుకు వెళ్తున్నాం. పి4పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. గివ్ బ్యాక్ కల్చర్ పెరగాలి. మనం ప్రజలపై ఇన్వెస్ట్ చెయ్యాలని కోరుతున్నాం. ఎమ్మెల్యేలు మనసు పెట్టి పని చేయాలి. పొలిటికల్ గవర్నెన్స్‌తోనే అభివృద్ధి సాధ్యం. సహజ వనరులు, రోడ్లు, పర్యావరణం, పారిశ్రామిక అభివృద్ధి వంటి వాటిపై ఫోకస్ పెట్టాలి' అని సీఎం చెప్పుకొచ్చారు.

## ఎన్నికల డేటాను ఎప్పుడు వెల్లడిస్తారో చెప్పగలరా ?



న్యూఢిల్లీ : హర్యానా, మహారాష్ట్రల ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికి అందిస్తారో చెప్పగలరా అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ఎన్నికల కమిషన్ (ఇసి)ని ప్రశ్నించారు. హర్యానా, మహారాష్ట్రలకు సంబంధించిన ఓటర్ల జాబితా డేటాను వెల్లడించాలన్న ఇసి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ.. ఈ నిర్ణయం " గొప్ప మొదటి అడుగు" అని అన్నారు. ఎన్నికల సమాచారాన్ని డిజిటల్, మెషీన్ రీడబుల్ ఫార్మాట్‌లో అందించే కచ్చితమైన తేదీని ప్రకటించాలని ఇసిని కోరారు. కాంగ్రెస్ విజ్ఞప్తి మేరకు 2009 నుండి 2024 వరకు హర్యానా మరియు మహారాష్ట్రల ఓటర్ల జాబితాను వెల్లడిస్తామన్న ఇసి ప్రకటనకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న రాహుల్ గాంధీ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల కమిషన్ వర్గాలు ఆదివారం స్పందించిన సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్‌కు రాహుల్ ఇప్పటి వరకు లేఖ రాయలేదని, సమావేశం ఏర్పాటు చేయాలని కూడా కోరలేదని పేర్కొన్నాయి. ఆయన అధికారికంగా లేఖ రాసినపుడే ఇసి స్పందిస్తుందని ఆ వర్గాలు తెలిపాయి.

## మీడియా ప్రచారం వల్లే 11ఏళ్లు అధికారంలో మోడీ

మైసూరు : మీడియా ప్రచారం కారణంగానే మోడీ ప్రభుత్వం 11ఏళ్లు అధికారంలో ఉండగలిగిందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. మోడీ ప్రభుత్వ 11వ వార్షికోత్సవంపై సోమవారం మైసూరులో సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోడీ తన ఇమేజ్ కోసం నిరంతరం మీడియా ప్రచారంపై ఆధారపడుతుంటారని, మీడియా కారణంగానే ఆయన 11ఏళ్లు అధికారంలో ఉండగలిగారని అన్నారు. లేదంటే ఆయన ప్రభుత్వానికి జీరో మార్క్స్ అని అన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, కేంద్ర పన్ను వికేంద్రీకరణలో రాష్ట్రాలకు 50శాతం వాటా ఉండాలని అన్నారు. కానీ ఆయన ప్రధాని పదవి చేపట్టిన తర్వాత ఏమి చేశారని సిద్ధరామయ్య ప్రశ్నించారు. కేంద్రం కర్ణాటకకు అన్యాయం చేస్తోందని దుయ్యబట్టారు.

# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి!



వ్యవసాయ రంగంలో కీలక మార్పులు వస్తున్నాయి. రైతులు కూడా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమని స్తున్నారు. కొత్త తరహా సేద్యానికి అలవాటు పడుతున్నారు.. కేవలం వరిపైన ఆధారపడకుండా పళ్ల తోటల పెంపకం పాడి పశువుల పెంపకం పైన శ్రద్ధ పెడుతున్నారు. ఈ క్రమంలో రైతులకు మరింత ఆసరా దక్కాలంటే బ్యాంకులు రుణాలు ఇవ్వాలి. పంటలకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు మారాలి. చిన్న చిన్న సహాయాలు చేస్తే రైతాంగం మరింత కష్టపడి దేశంలో పురోభివృద్ధికి భాగ స్వామ్యం కాగలదు.

### తెలుగు రాష్ట్రాల్లో ధాన్యరాశులు..

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం దిగుబడులు భారీగా పెరిగాయి.. ఈ రెండు రాష్ట్రాల్లో ముందు నుంచి పంటల దిగుబడి పెరుగుతూనే వస్తుంది. అయితే రైతులు చెమటోడ్చి పంటలు పండించినా ఆర్థికంగా మాత్రం ఎదగడం లేదు. పంటలు బాగా పండాయనడానికి నేటి ధాన్యరాశులే నిద ర్శనం. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్న దృశ్యాలు చూస్తుంటే ఎంత ధాన్యం దిగుబడి అయిందో గమనించాలి. ఓవైపు జోరుగా కొనుగోలు సాగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతుల ఆందోళనలు పెరిగాయి. ఉచిత విద్యుత్‌కి తోడుగా అందుబాటులో నీరు ఉండడంతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి.

### దిగుబడిలో నంబర్ వన్ రాష్ట్రం!

కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటల దిగుబడి పెరిగిందని మంత్రులు ప్రకటిస్తున్నారు. ధాన్యం దిగుబడిలో ఇప్పటికే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని చెబుతున్నారు. దిగుబడి ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని భారత ఆహార సంస్థ గతంలో ప్రకటించింది. తెలంగాణ ధాన్యాగారంగా మారడానికి అన్నదాతలు పడ్డ కష్టాలను అభినందించాల్సిందే. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. గ్రామాల్లోనూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనడం ద్వారా సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది.

### పంట మార్పిడి తప్పదు..

ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పునకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉంది. కృష్ణా, గోదావరి, మూసీ నది జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధా నాన్ని అమలు చేయాలని భావిస్తోంది. గిరాకీ ఉన్న పంటలు పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం నియంత్రిత వ్యవసాయ లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వం రైతులను మూస విధానం వీడి ఆదాయం పొందేలా మేథ మధనం జరిపి జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడిచేలా ప్రణాళిక రూపొందించింది.

### దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ

ఒకే రకమైన పంటల సాగుతో ధరలు తగ్గి రైతులు నష్టపోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలు పండించ డానికి రైతులు కూడా మొగ్గు చూపుతున్నారు. అవసరం ఉన్న పంటలను పండించాలన్న లక్ష్యంతో వ్యవసాయ రంగం బహుముఖంగా అభివృద్ధి చెందుతుంది. కరోనా కష్టకాలంలో ధాన్యాగారంగా యావత్ దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. అయితే ఉభయ రాష్ట్రాల్లో కరువులు, వరదల కారణంగా కొండంత కష్టాలతో కుమిలిపోయిన అన్నదాతల జీవితాలు మాత్రం గట్టెక్కడం లేదు. రైతు భరోసా పెట్టుబడి సాయం, 24 గంటలపాటు కరెంటు సరఫరా అవుతున్నా అనేక కష్టాలు పడాల్సి వస్తుంది. రైతుకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు అందించినప్పుడే పంటల దిగుబడికి మరింత సానుకూల వాతావరణం ఏర్పడుతుంది.

# ప్లాస్టిక్ విషవలయంలో జీవకోటి



ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యు.ఎన్.ఇ.పి.) నేతృత్వంలో 1973 నుండి ప్రతిఏడాది జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించ బడుతోంది. 2025 సంవ త్సర ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఇతివృతం (థీమ్) ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి (బీట్‌ప్లాస్టిక్ పొల్యూషన్). 2025లో జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంపై దృష్టి పెట్టింది. ఏడాదికోసారి 150కి పైగా దేశాలు ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో పాల్గొంటు న్నాయి. 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని కొరియా రిపబ్లిక్ నిర్వహిస్తున్నది.ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి ఇతివఅతం (థీమ్) ఎంచుకోవడానికి గల కారణము వాతావరణ మార్పు, ప్రకృతి, జీవవైవిధ్య నష్టం, కాలుష్యం, వ్యర్థాలు అనే భూగ్రహ సంక్షోభాలను ప్లాస్టిక్ కాలుష్యం తీవ్రతరము చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా, ప్రతి సంవత్సరం పదకొండు మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉపరితల నీటి వ్యవస్థల లోనికి వచ్చిచేరుతున్నాయని అని అంచనా వేయబడింది. నీటి ప్రవాహాల ద్వారా, ఇతర కార్యక్రమాల ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలు పంటపొల్లాలో వచ్చిచేరి అవి క్రమేపి మైక్రోప్లాస్టిక్స్ రూపంలోకి మారి పంటపొలాలను నిస్సత్తువగా చేయటము కాక వర్షపునీరు భూమిలోపలికి ప్రవేశించకుండా అడ్డుకోవటం వలన భూగర్భ జలాలు రీఛార్జ్ కావటం లేదు. ఈ విధంగా ప్లాస్టిక్ కాలుష్యంవలన సంవత్సరానికయ్యే సామాజిక, పర్యావరణకాలుష్య వ్యయం యుఎస్ డాలర్ 300 బిలియన్ల నుండి 600 బిలియన్ల మధ్య ఉంటుంది. గతసంవత్సరం ప్రపంచం 400 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేసిందని అంచనా. ప్రపంచం ఏటా 430 మిలియన్ టన్నులకు పైగా ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేస్తుంది. వీటిలో మూడింట రెండు వంతుల ప్లాస్టిక్ స్వల్ప కాలానికి పనికి వచ్చే సింగల్ యూజ్ ప్లాస్టిక్ (ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్). ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ ఉత్పత్తులు ప్రజల దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారాయి. వీటివలన ఎక్కువ మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలు ఏర్పడు తాయి. పర్యావరణంలోకి విడుద లైన ప్లాస్టిక్ వ్యర్థాలు ఆహార గొలుసు ద్వారా మొక్కల్లోకి, చేపల్లోకి, జంతువుల్లోకి, మనుషుల్లోకి ప్రవేశిస్తాయి. ఒక అధ్యయనంలో చిన్న ప్లాస్టిక్ కణాలు ఫైటోప్లాంక్టన్ అని పిలువబడే సూక్ష్మ సముద్ర ఆల్గే పెరుగుదలను నెమ్మదిస్తాయని తేలింది. ఇది అనేక జల ఆహార చక్రాలకు(అక్వాటిక్ ఫుడ్ వెబ్) ఆధారం.అలాగే చేపలు, ఇతర సముద్ర నీటిలోని జీవులు తరచూ పొరపాటుగా ప్లాస్టిక్ పదార్థాలను తిని చనిపోతాయి.ఈ విధంగా సముద్రంలోని జీవులు అంతరించిపోయే ప్రమాదం ఉన్నది.ప్లాస్టిక్ తరచుగా చిన్న ముక్కలుగా విచ్ఛిన్నమవుతుంది. దీన్ని మైక్రోప్లాస్టిక్స్(సుమారు ఐదు మిల్లీమీటర్ల కంటే తక్కువ పరిమాణం) నానోప్లాస్టిక్స్ అని పిలుస్తారు. ఇవి మానవ శరీరంలో పేరుకుపోతాయి. కాలేయము, వృషణాల్లో, తల్లి పాలల్లో కూడా మైక్రోప్లాస్టిక్‌లు కనుగొనబడ్డాయి. సగటున ఒక లీటరు బాటిల్ వాటర్‌లో 2,40,000 మైక్రోప్లాస్టిక్‌లు ఉంటాయని ఒక అధ్యయనం ద్వారా తెలియ వచ్చింది. ప్లాస్టిక్ పదార్థాల తయారీకి వాడపడే ముడి పదార్థాలు గ్లోబల్ వార్మింగ్‌కు కారణమయ్యే పెట్రోలియం ఉత్పన్నాలు. ప్లాస్టిక్‌తయారీకి అవసరమయ్యే ముడి పదార్థాల సంగ్రహణ నుండి ప్లాస్టిక్‌ను పారవేసే వరకు దాని జీవిత చక్రం అంతనూ వాతావరణ మార్పులకు దోహదం చేస్తుంది. 2020లో భూగ్రహం వేడెక్కడానికి కారణమైన గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాల్లో మూడు శాతానికి పైగా ప్లాస్టిక్ నుండి వెలువడినవే. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ అధ్యయనం ప్రకారం, కేవలం తొమ్మిది శాతం ప్లాస్టిక్‌లు మాత్రమే వాస్తవానికి రీసైకిల్ చేయబడుతున్నాయి. 2000-19 మధ్య ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తి రెట్టింపైంది. 2060 నాటికి ప్లాస్టిక్ వ్యర్థాలు సంవత్సరానికి దాదాపు మూడురెట్లు పెరిగి ఒక బిలియన్ టన్నులకు చేరుకుం టాయని ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ అంచనా వేసింది. ప్రస్తుత ధోరణులు ఇలాగే కొనసాగితే, ఇది ప్లాస్టిక్ కాలుష్యం పెరుగుదలకు దారితీస్తుంది. కొత్తగా ఉత్పత్తి అయ్యే ప్లాస్టిక్ వ్యర్థాల్లో దాదాపు సగం భూమిలో పారవేయ బడతాయి, దహనం చేయబడతాయి లేదా పర్యావరణంలోకి విడుదల కాబడుతాయి. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులపై మనము ఆధారపడటాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ ఉత్పత్తులను ఎక్కువ కాలం ఉపయోగిం చుకునేలా, తక్కువ ప్రమాదకర మైనవిగా, తిరిగి ఉపయోగించు కునేలా, చివరికి రీసైకిల్ చేసేలా రూపకల్పన చేయడం చేయాలి.అలాగే సమస్యాత్మ కమైన, అనవసరమైన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్ వినియోగం, రీసైకిల్ చేయడం, పున్నస్థాపన, వైవిధ్యపరచడం, వృత్తాకార ఆర్థిక వ్యవస్థను అవలంభించటం ద్వారాప్రపంచం ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించగలము. పున:దిశానిర్దేశం, వైవిధ్యం అంటే మార్కెట్‌ను స్థిరమైన (సస్టైనబుల్ )ప్రత్యామ్నాయాల వైపు మళ్లించడం, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ(సర్కులర్ ఎకానమీ) అనేది ఉత్పత్తి, వినియోగం నమూనా. దీనిలో వీలైనంత కాలం తయారు అయిన వస్తువులను,ఉత్పత్తులను పంచుకోవడం, లీజుకు ఇవ్వడం, తిరిగి ఉపయోగిం చడం,మరమ్మతు చేయడం, పునరుద్ధరించడం, రీసైక్లింగ్ చేయడం వంటివి ఉంటాయి. తద్వారా వస్తువుల, ఉత్పత్తుల జీవిత చక్రం పొడిగించ బడుతుంది. ఈ విధంగా సర్కులర్ ఎకానమీ ప్లాస్టిక్ వ్యర్థాలను, ఇతర రకాల వ్యర్థాలను కనిష్ట స్థాయికి తగ్గిస్తుంది. పెట్రోలు ఉత్పన్నాలతో తయారు చేసిన ప్లాస్టిక్ బదులుగా పర్యావరణ అనుకూల బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వినియోగాన్ని పెంచాలి. మొక్కజొన్న, చెరకు, సెల్యులోజ్, స్టార్చ్, ఇతర మొక్కల నుండి బ్యాక్టీరియావంటి సూక్ష్మజీవుల నుండి బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్‌ను తయారు చేస్తారు. పర్యావరణానికి, భూగ్రహానికి, ప్రజల ఆరోగ్యానికి హాని చేస్తున్న పాస్టిక్ ఉత్పన్నాలను ప్రభుత్వాలు నిషేధించాలి. అదే విధంగా ప్రజలు స్వచ్ఛందంగా ప్లాస్టిక్, వాటి ఉత్పనాలను వినియోగించకూడదు, తగ్గిస్తూ ఉండాలి. ప్లాస్టిక్ స్థానంలో ప్రత్యామ్నాయాలను వాడుకోవాలి. అప్పుడే భూగ్రహాన్ని పర్యావరణాన్ని ప్లాస్టిక్ కాలుష్యము నుంచి రక్షించుకోగలము.

# బస్సుల కొరత.. భక్తుల అవస్థ



### యాదగిరిగుట్టలో భక్తుల రద్దీకి అనుగుణంగా కనిపించని బస్సులు గంటల పాటు నిరీక్షించిన భక్తులు క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల వద్ద కూడా సరైన ఏర్పాట్లు లేక ఇబ్బందులు

యాదగిరిగుట్ట: వేసవి సెలవులు ముగుస్తుండటంతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు అధికంగా వస్తున్నారు. రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో గంటల తరబడి భక్తుల కొండ పైన, కొండ కింద బస్టాండ్‌లలో నిరీక్షించాల్సి వస్తోంది. ఆదివారం భక్తులు ఎక్కువగా రావడంతో చాలామంది కొండ కింద వాహనాలు పార్కింగ్ చేసి ఆర్టీసీ బస్సుల్లో కొండపైకి వెళ్లాల్సి వచ్చింది. సరిపడా బస్సులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కేవలం తొమ్మిది బస్సులే..

యాదగిరిగుట్ట పైకి, కొండ కిందకు ఆదివారం 9 బస్సులను మాత్రమే అధికారులు నడిపించారు. ఒక్కో బస్సులో 60 మంది ప్రయాణికులు ఎక్కాల్సి ఉండగా.. 100 మంది వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా మంది భక్తులు సీట్ల కోసం పోటీపడడంతో పాటు ఫుట్‌బోర్డుపై నిలబడి ప్రయాణం చేయాల్సి వచ్చింది. సరిపడా బస్సులు లేకపోవడంతో అధికారుల తీరుపై భక్తులు అసహనం వ్యక్తం చేశారు. చాలామంది భక్తులు మెట్ల మార్గంలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

చిన్న పిల్లలు, తల్లుల ఇబ్బందులు..

ధర్మ దర్శనం, వీఐపీ దర్శనం క్యూలైన్లలో చిన్న పిల్లలతో వచ్చిన కుటుంబాలు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. క్యూలైన్లలో ఉక్కపోతతో పాటు క్యూకాంప్లెక్స్ నుంచి గోల్డ్ క్యూలైన్‌లోకి వచ్చే వరకు నీళ్లు లేకపోవడంతో చిన్నారులు తీవ్రంగా ఏడ్చారు. ఆలయాధికారులు రూ.150 క్యూలైన్, గోల్డ్ క్యూలైన్‌లోని భక్తులకు మాత్రమే తాగునీటిని సరఫరా చేశారు. పలువురు భక్తులు తమ పిల్లలతో నేరుగా తూర్పు రాజగోపురం ముందు ఉన్న మెయిన్ గేట్ ద్వారా ఆలయంలోకి వెళ్లేందుకు గాను ఎస్‌పీఎఫ్, హోంగార్డు సిబ్బందిని వేడుకున్నా తాళాలు తీయలేదు. ఆలయ అధికారులు వచ్చి జోక్యం చేసుకోవడంతో తాళాలు తీసి పంపించారు. చిన్నారులతో వచ్చిన పలువురు భక్తులు తూర్పు రాజగోపురం ముందు నుంచి, వైకుంఠద్వారం వద్ద స్వామిని మొక్కి దర్శనం చేసుకోకుండానే వెనక్కి వెళ్లిపోయారు.

ప్రసాద విక్రయశాలలోనూ అవస్థలే..

ప్రసాదం కౌంటర్ శివాలయం ముందు ఉండటంతో అక్కడికి మెట్లు దిగి వెళ్లి, టిక్కెట్ కొనుగోలు చేసి తిరిగి ప్రసాద విక్రయశాలలో గంటల తరబడి ప్రసాదం కోసం వేచి చూడాల్సి వచ్చిందని భక్తులు తెలిపారు. ప్రసాద విక్రయశాల పక్కకే కౌంటర్ పెట్టి ఉంటే బాగుండేదని పలువురు భక్తులు పేర్కొన్నారు. గంటల తరబడి దర్శనం క్యూలైన్లలో నిల్చోని, ప్రసాదం కోసం కూడా వేచి ఉన్నామని మహిళా భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

బస్సులు సరిగ్గా లేవు

యాదగిరీశుడిని దర్శించుకునేందుకు కుటుంబ సభ్యులతో వచ్చాను. కొండ కింద నుంచి ఆర్టీసీ బస్సులో కొండపైకి వచ్చాం. సుమారు నాలుగు గంటలు ధర్మ దర్శనం క్యూలైన్‌లో నిల్చోని స్వామిని దర్శించుకున్నాం. మధ్యాహ్నం 12గంటల తర్వాత కొండ పైన బస్టాండ్ వద్దకు వచ్చేసరికి బస్సులు లేవు. ఒకేసారి 4 బస్సులు వచ్చినప్పటికి భక్తులంతా గుంపులుగా వెళ్లి పోటీపడుతూ ఎక్కారు. సుమారు 45 నిమిషాల పాటు మరో బస్సు కోసం వేచి చూడాల్సి వచ్చింది. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపించాలి.

ప్రసాదం కోసం వేచి చూశాం

కుటుంబ సభ్యులతో కలిసి రూ.150 టిక్కెట్ కొనుగోలు చేసి స్వామిని దర్శించుకున్నాం. అనంతరం లడ్డూ, పులిహోర ప్రసాదం కొనుగోలు కోసం వెళ్తే భారీ లైన్ ఉంది. వృద్ధులు, దివ్యాంగులకు ప్రసాదం సెక్షన్ వద్ద సరైన ఏర్పాట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డాం. అధికారులు ప్రసాద విక్రయశాల వద్ద దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది.

# రాహుల్, రేవంత్ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు!



**హైదరాబాద్, :** లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే.. తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండిపడ్డారు. నేడు నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ పాల్గొన్నారు. 'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢిల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు పెట్టారు. తెలంగాణ నుండి డిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను. పనులు జరుగుతాయని మంత్రి హామీ ఇచ్చారు' అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు.

# వారికి గుడ్‌న్యూస్.. రూ.176.35 కోట్ల విడుదలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్



**అమరావతి,:** ఉపాధి హామీ పనిచేసేవారికి గుడ్‌న్యూస్ చెబుతూ నిర్ణయం తీసుకుంది ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం.. ఉపాధి హామీ పథకం పనుల కోసం 176.35 కోట్ల రూపాయల నిధుల విడుదలకు ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చింది.. 2025–26 ఏడాదిలో తొలి విడతగా మంజూరు చేసిన కేంద్ర నిధులను.. ఉపాధి హామీ పథకం పనుల కోసం విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. నిబంధనల మేరకు నిధులు వినియోగానికి చర్యలు తీసుకోవాలని ఏపీ పంచాయతీరాజ్ డైరెక్టర్ కు ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్.. కాగా, ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తున్న కార్మికులకు మేలు చేకూర్చేలా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. వీరికి రోజూ వారి వేతనం రూ.307కు పెంచారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల అమరావతిలో నిర్వహించిన ఉపాధి శ్రామికుల ఆత్మీయ కలయికలో భాగంగా బీమా పరిహారంపై కూడా ప్రకటన చేసిన విషయం విదితమే.. ఉపాధి హామీ పని చేస్తూ.. ఆ ప్రదేశంలో ప్రమాదవశాత్తు మరణించినా, తీవ్ర అంగవైకల్యానికి గురైనా ఆ కుటుంబ సభ్యులకు బీమా వర్తింప జేయనున్నారు.. ఇది ఇప్పటి వరకు గరిష్ఠంగా రూ.50వేలుగా ఉండగా.. దానిని కూటమి ప్రభుత్వం రూ.4 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది..

# డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్..




**న్యూఢిల్లీ,:** పహల్గామ్ దాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత, లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. ఆపరేషన్ సింధూర్ లో భాగమైన రాజీవ్ ఘాయ్‌కు మరో బాధ్యత లభించింది. భారత ప్రభుత్వం ఆయనను డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా నియమించింది. దీనితో పాటు, ఆయన భారత డిజిఎంఓ గా కూడా పనిచేస్తారు. ఈ విషయాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటనతో ధృవీకరించింది. భారత సైన్యం, నిఘా సంస్థతో సహా ఇతర ముఖ్యమైన విభాగాల మధ్య సమన్వయం కోసం డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (స్ట్రాటజీ) పదవిని సృష్టించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భారత సైన్యంలోని ముఖ్యమైన పోస్టులలో ఒకటి. జూన్ 4న జరిగిన డిఫెన్స్ ఇన్వెస్టిచర్ సెర్మనీ 2025 సందర్భంగా లెఫ్టినెంట్ రాజీవ్ ఘాయ్‌కి ఉత్తమ యుద్ధ సేవా పతకం లభించింది. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా భారత సైన్యం విలేకరుల సమావేశానికి లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘయ్ నాయకత్వం వహించారు. పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ కాల్పుల విరమణ కోసం లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘైకి ఫోన్ చేసి, ఆ తర్వాత మే 12న జరిగిన విలేకరుల సమావేశంలో భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణను ప్రకటించారు.

లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ ఎవరు?

లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ కుమావున్ రెజిమెంట్‌లో సీనియర్ అధికారి. భారత సైన్యంలో కీలక ఆపరేషన్లకు నాయకత్వం వహించారు. డీజీఎంఓ కావడానికి ముందు, ఆయన చినార్ కార్ప్స్‌కు జిఓసిగా ఉన్నారు. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అనేక మిషన్లలో రాజీవ్ ఘాయ్ ముఖ్యమైన పాత్ర పోషించారు.

# జగన్ రెడ్డిని దేవుడు కూడా క్షమించడు..



**అమరావతి,:** జగన్ రెడ్డిని దేవుడు కూడా క్షమించడు అంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.. జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టును జగన్ రెడ్డి ఖండించడంతో ఆడపడుచుల పట్ల ఆయనకున్న ఆలోచనలు బయటపడ్డాయన్న ఆయన.. విశ్లేషకుడిగా కృష్ణంరాజు తెలుగు ఆడపడుచుల గురించి నీచాతినీచంగా, క్రూరంగా మాట్లాడుతుంటే ఆ క్షణమే ఖండించి, క్షమాపణ చెప్పించి, డిబేట్ నుంచి బహిష్కరించాల్సిన బాధ్యత కొమ్మినేనితో పాటు యాజమాన్యానికి లేదా..? అని ప్రశ్నించారు.. ఆ పని అప్పుడు చేసివుంటే ప్రజలు హర్షించేవారు. అది చేయకపోగా వ్యంగ్యంగా నవ్వుతూ ఆ విశ్లేషకుడిని సమర్థించడం అందరూ చూశారని గుర్తుచేశారు.. అప్పట్లో వల్లభనేని వంశీ, కాకాణి గోవర్ధన్ రెడ్డి లాంటి వారిపై జగన్ రెడ్డి చర్యలు తీసుకోకపోవడంతోనే ఇప్పుడు 11 సీట్లకు పరిమితమయ్యాడని మండిపడ్డారు.. ఈ రోజు ఆడపడుచుల పట్ల తన మనస్సులోని వైఖరిని బయటపెట్టాడు. ఇక జగన్ రెడ్డిని దేవుడు కూడా క్షమించరు అంఊ ఫైర్ అయ్యారు టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.

# 'మంత్ర'దండం లేక.. రాజధాని చిన్నబోయె!




తెలంగాణ రాష్ట్రంలోని అసెంబ్లీ నియోజకవర్గాలలో సుమారుగా నాలుగో వంతు అసెంబ్లీ స్థానాలు ఉన్న గ్రేటర్ హైదరాబాద్‌కు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం సర్వత్రా ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రాష్ట్రప్రభుత్వంలో కీలకభూమిక పోషించాల్సిన రాజధానిలో ఒక్కరికి కూడా మంత్రివర్గంలో చోటులేకపోవడం ఇటు కాంగ్రెస్ పార్టీలోను.. అటు గ్రేటర్‌లోనూ గందరగోళ పరిస్థితి నెలకొంటున్నది. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటినా ఇప్పటివరకు గ్రేటర్ నుంచి మంత్రివర్గంలోకి ఒక్కరిని కూడా తీసుకోకపోవడం గమనార్హం. కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఏకంగా నలుగురికి మంత్రివర్గంలో అవకాశం కల్పించిన విషయమూ తెలిసిందే. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లాలనుంచి మంత్రివర్గంలో అవకాశమిచ్చినా హైదరాబాద్ నుంచి ఎవరికీ అవకాశం ఇవ్వకపోవడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. వాస్తవానికి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా.. గ్రేటర్ నుంచి కాంగ్రెస్ తరపున ఎవరూ గెలవకపోవడంతోనే అవకాశం రాలేదన్న అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. అయితే, రాజధాని అభివృద్ధి దృష్టా ఎవరికైనా ఇవ్వాల్సిన అవకాశం (ఎంఎల్‌సిలకు) ఉన్నా మంత్రివర్గంలో ఛాన్స్ ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డి సర్కారుకు లోటుగా మారింది. కోటి మంది జనాభా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఒక్కరు కూడా మంత్రివర్గంలో లేకపోవడం రాజధాని చిన్నబోతుంది. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రులు నందమూరి తారకరామారావు, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కె.రోశయ్య, ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి, తెలంగాణ ఏర్పడిన తరువాత కెసిఆర్ మంత్రివర్గంలో రాజధాని నగరానికి ప్రత్యేక స్థానం కల్పించి హైదరాబాద్‌కు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 2014లో కెసిఆర్ నాయకత్వలో అప్పటి టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినా.. గ్రేటర్‌లో సికింద్రాబాద్ నుంచి టి. పద్మారావు ఒక్కరే విజయం సాధించినా.. మంత్రివర్గంలో పెద్దపీఠ వేశారు. పద్మారావుతోపాటు టిఆర్ఎస్ సీనియర్ నేతలు నాయిని నర్సింహ్మారెడ్డి, మహమూద్ అలీ (ఎంఎల్‌సిలుగా అవకాశమిచ్చి), సనత్‌నగర్ నుంచి టిడిపి తరపున గెలిచిన తలసాని శ్రీనివాస్‌యాదవ్ (టిఆర్ఎస్‌లో చేర్చుకుని)కు కూడా మంత్రివర్గంలో చోటు కల్పించారు. 2018లో రెండవ పర్యాయం టిఆర్ఎస్ (ప్రస్తుత బిఆర్ఎస్) అధికారంలోకి రావడంతో కెసిఆర్ మంత్రివర్గంలో తలసాని, మహమూద్ అలీలకు మంత్రివర్గంలో చోటు కల్పించి, పద్మారావును డిప్యూటీ స్పీకర్‌గా అవకాశమిచ్చారు. అనంతరం కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ చేరిన మహేశ్వరం ఎంఎల్ఎ పి. సబితా ఇంద్రారెడ్డికి కూడా మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. అంతకుముందు ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వంలో హైదరాబాద్ నుంచి ఖైరతాబాద్ ఎంఎల్ఎగా గెలుపొందిన విజయరామారావుతో పాటు తలసాని శ్రీనివాస్‌యాదవ్ (సికింద్రాబాద్),కృష్ణాయాదవ్ (హిమాయత్‌నగర్)లకు మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. 2004లో వైఎస్ నాయకత్వంలో ఏర్పడిన కూటమి సర్కారులోనూ హైదరాబాద్ నుంచి నాయిని నర్సింహ్మారెడ్డి (ముషీరాబాద్), ముఖేష్‌గౌడ్ (మహారాజ్‌గంజ్)లకు, 2009లో రెండవ పర్యాయం వచ్చిన కాంగ్రెస్ సర్కారులోనూ నగరం నుంచి దానం నాగేందర్ (ఖైరతాబాద్), ముఖేష్‌గౌడ్ (గోషామహల్)లకు ప్రాతినిధ్యం కల్పించారు. అంతేకాదు గ్రేటర్ పరిధిలోని మహేశ్వరం నుంచి గెలుపొందిన పి. సబితా ఇంద్రారెడ్డికి కీలకమైన హోంశాఖను కట్టబెట్టిన విషయం తెలిసిందే. ప్రతి ప్రభుత్వంలో రాజధాని నగరానికి పెద్దపీఠ వేస్తూ నగరంనుంచి ఒకరిద్దరికీ అవకాశం ఇచ్చినా ప్రస్తుత రేవంత్‌రెడ్డి సర్కారులో ఒక్కరికి కూడా మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం పార్టీ వర్గాల్లోనూ తీవ్ర చర్చనీయాంశమవుతోంది. 2023లో జరిగిన ఎన్నికల్లో గ్రేటర్‌నుంచి కాంగ్రెస్ ఎంఎల్ఎలుగా విజయం సాధించకపోయినా.. కీలక నేతలను ఎంఎల్‌సిలుగా చేసి మంత్రివర్గంలో చోటు కల్పిస్తారని భావించినా నిరాశగానే మిగిలింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రేటర్ పరిధిలోని రాజేంద్రనగర్ ఎంఎల్ఎ ప్రకాష్‌గౌడ్, ఖైరతాబాద్ ఎంఎల్ఎ దానం నాగేందర్, శేరిలింగంపల్లి ఎంఎల్ఎ అరికెపూడి గాంధీ, పటాన్‌చెరు ఎంఎల్ఎ మహిపాల్‌రెడ్డిలు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినా మంత్రివర్గంలో అవకాశం ఇవ్వకపోవడం గమనార్హం. వాస్తవానికి మంత్రి పదవి ఇస్తామన్న హామీతోనే ఒకరిద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా రాజధాని నగరంలో పార్టీ బలహీనంగా ఉంది. పార్టీ పటిష్టతపై కాంగ్రెస్ దృష్టిని కూడా సారించడంలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీలోని కీలక నేతలు వర్గాలుగా విడిపోవడం కూడా ఇందుకు ప్రధాన కారణమని పార్టీ కార్యకర్తలే గుసగుసలాడుకుంటున్నారు. మంత్రివర్గ విస్తరణ జరిగితే గ్రేటర్ పరిధి నుంచి మంత్రివర్గంలో చోటు కల్పిస్తారన్న ఊహాగానాలు వినిపిస్తున్నా.. రాజకీయ, కుల, వర్గాల సమీకరణాల దృష్టా ఎంతవరకు సాధ్యమవుతుందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మంత్రివర్గ విస్తరణ చేపడితే తమకు అవకాశం ఉంటుందని నేతలు ఎవరికి వారే తమ అనుచరులకు చెప్పుకుంటున్నట్లు తెలిసింది. దానం నాగేందర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రకాష్‌గౌడ్, శ్రీగణేష్‌లతో పాటు కొందరు సీనియర్ నేతలూ మంత్రిపదవుల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే, మంత్రిపదవి ఇవ్వకపోతే తమదారి తాము చూసుకుంటామని కొందరు నేతలు అధిష్టానానికి అల్టిమేటం కూడా ఇచ్చినట్లు తెలిసింది. ఏదిఏమైనా గ్రేటర్ హైదరాబాద్ నుంచి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నేతలతోపాటు గ్రేటర్‌వాసులూ కోరుతున్నారు. గ్రేటర్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని.. ఇది పార్టీ పటిష్టతకూ ఎంతో దోహదపడుతుందన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో గ్రేటర్ నుంచి ఒకరిద్దరికి అవకాశం కల్పించి, గ్రేటర్ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రేటర్‌వాసులు విన్నవిస్తున్నారు.

# బెడిసికొట్టిన స్నేహబంధం



స్వచ్ఛమైన ప్రేమానురాగాలు, అభిమానం, ఆప్యాయతలే స్నేహానికి పెట్టుబడులు. అది కాదని, పరస్పర స్వార్థ ప్రయోజనాలను ఆశించి చేసే స్నేహబంధం మూణ్నాళ్ల ముచ్చటగానే మిగులుతుంది. ఇందుకు డొనాల్డ్ ట్రంప్ –ఎలాన్ మస్క్‌లను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. నిన్నటివరకూ చెట్టాపట్టాలేసుకుని తిరిగిన ఈ స్నేహితులు ఇప్పుడు ఉప్పూనిప్పూలా మారి, ఒకరిపై ఒకరు బహిరంగంగా ఆరోపణలు గుప్పించుకుంటున్నారు. తన మద్దతు లేకుంటే, ఈసారి ట్రంప్ గెలిచేవారు కాదని మస్క్ అంటే, టెస్లా వ్యాపార విస్తరణకోసం మస్క్ ఒత్తిడి తెచ్చారని, తాను అంగీకరించకపోవడంతో ఇప్పుడు తనతో విభేదిస్తున్నారని ట్రంప్ అంటున్నారు. నిజానికి ఈ ఇద్దరి మధ్య గాఢమైన అనుబంధం ఎప్పుడూ లేదు. ఒకప్పుడు ట్రంప్ పేరు చెబితేనే మస్క్ మండిపడేవారు. అధ్యక్ష పదవికి ట్రంప్ సరిపోరని బాహాటంగానే విమర్శించేవారు. ఇదంతా 2016 నాటిమాట. ఆ తర్వాత ట్రంప్ గెలిచే సూచనలు ఉన్నాయని పసిగట్టిన మస్క్, ఆయనకు దగ్గరయ్యారు. ట్రంప్ గెలిచీ గెలవగానే ఆర్థిక సలహా మండలిలో సభ్యుడిగా మస్క్‌ను నియమించారు. అయితే పారిస్ వాతావరణ ఒప్పందంనుంచి అమెరికా తప్పుకోవాలన్న ట్రంప్ నిర్ణయంతో విభేదించారు. ఈ చర్య అమెరికాకు నష్టం కలిగిస్తుందంటూ ప్రకటించి, పదవినుంచి వైదొలగారు. ఐదేళ్ల తర్వాత మరొకసారి వీరి మధ్య స్నేహబంధం చివుళ్లు వేసింది. ఈసారి కూడా స్వార్థ ప్రయోజనాలే అందుకు కారణమయ్యాయి. టెస్లా కంపెనీ విస్తరణ కోసం మస్క్, ఎన్నికల ప్రచారంలో నిధులకోసం ట్రంప్ దగ్గరయ్యారు. ప్రసిద్ధ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్‌తో మస్క్‌ను పోలుస్తూ ప్రపంచం గర్వించదగిన మేధావులలో ఆయన ఒకరంటూ అప్పట్లో ట్రంప్ చేసిన వ్యాఖ్యలపట్ల మేధావివర్గం ముక్కున వేలేసుకుంది. ఈసారి కూడా ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మస్క్‌కు కీలకమైన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పారు. ప్రభుత్వ వ్యవస్థలో సమూలమైన మార్పులు చేయడం ద్వారా ఖర్చులు తగ్గించడమే ఈ విభాగం లక్ష్యం. ప్రభుత్వ వ్యయాన్ని 2 లక్షల కోట్ల మేరకు తగ్గిస్తానని శపథం బూనిన మస్క్ గత ఆరు నెలల్లోనే వేలాది ఫెడరల్ ఉద్యోగుల పొట్టగొట్టడమే కాకుండా, ఎన్నో ప్రభుత్వ శాఖలను మూసివేయించారు. అయితే అకస్మాత్తుగా డోజ్ పదవికి ఆయన రాజీనామా చేయడం కలకలం సృష్టించింది. అమెరికా చట్టాల ప్రకారం ఎవరికీ 130 రోజులకుమించి ఈ హోదాను ఇవ్వకూడదు. అందువల్లనే మస్క్ వైదొలగుతున్నట్లు అప్పట్లో ప్రచారం జరిగినా, ట్రంప్‌తో పొసగడం లేదని, అందుకే మస్క్ రాజీనామా చేస్తున్నారని అప్పట్లోనే వార్తలు గుప్పుమన్నాయి. అది నిజమేనని తదనంతర పరిణామాలు రుజువు చేశాయి. ట్రంప్ ఇటీవల పట్టుబట్టి తెచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్' కు నిరసనగా మస్క్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ బిల్లుకు ఇటీవల కాంగ్రెస్ దిగువ సభ ఆమోదం కూడా తెలిపింది. వ్యయ నియంత్రణకోసం డోజ్ పనిచేస్తుండగా, వ్యయాన్ని పెంచే ఈ బిల్లును తీసుకువచ్చినందుకు ఆయన తీవ్రస్థాయిలోనే నిరసన వ్యక్తం చేశారట. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లని మొండిగా వాదించే ట్రంప్ బిల్లును వెనక్కి తీసుకోవడానికి ససేమిరా అంగీకరించకపోవడంతో ఇద్దరికీ మధ్య చెడింది. దీనిపై మస్క్ బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఈ బిల్లును ఆమోదించినందుకు కాంగ్రెస్ దిగువ సభ సభ్యుల్ని కూడా తప్పుపట్టారు. 'ఇది చాలా చెడ్డ బిల్లు. అయినా ఓటేశారంటే అది మీకే అవమానం' అంటూ విమర్శించారు. ఈ బిల్లు కారణంగా ద్రవ్యలోటు 2.5 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఓపెన్ ఎఐ అనే కృత్రిమ మేధ సంస్థకు, యుఎఇకి మధ్య ఒప్పందాన్ని మస్క్ నిరసించినా, ట్రంప్ పట్టించుకోకపోవడం కూడా ఇద్దరి మధ్య దూరం పెరిగేందుకు కారణమైంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా ఆరోపణాస్త్రాలు సంధించుకుంటున్నారు. ట్రంప్‌తో విభేదించడంతో మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ మార్కెట్ విలువ 152 బిలియన్ డాలర్ల మేరకు తరిగిపోయింది. ఈ ఇద్దరి మధ్య గొడవల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో జోకులు పేలుతున్నాయి. ట్రంప్– మస్క్‌ల మధ్య 'కాల్పుల విరమణ' కు మోడీ ప్రయత్నించాలంటూ పలువురు నెటిజన్లు సరదాగా చేస్తున్న కామెంట్లు కార్యరూపం దాల్చే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే, స్నేహం ముసుగులో స్వార్థ ప్రయోజనాల కోసం పాకులాడే ఈ ఇద్దరు పెద్ద మనుషులు మళ్లీ ఎప్పుడైనా ఒకటికావచ్చు!

# ఎన్నికలబాట పట్టిన బంగ్లాదేశ్



బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహ్మద్ యూనస్ ఎట్టకేలకు సాధారణ ఎన్నికల నిర్వహణకు ముందుకు రావడం ముదావహం. ఇదిగో అదిగో అంటూ దిక్కుమాలిన సాకులు చూపి, ఎన్నికల నిర్వహణను నెలల తరబడి వాయిదా వేస్తూ వచ్చిన యూనస్ చివరకు అటు ప్రజాస్వామ్యవాదులు, ఇటు సైన్యం ఒత్తిడికి తలవంచక తప్పలేదు. వచ్చే ఏడాది ఏప్రిల్ ప్రథమార్థంలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహిస్తామంటూనే గతంలో ఎన్నికలు పక్షపాతపూరితంగా జరిగాయని గత ప్రభుత్వాధినేత షేక్ హసీనాపై అక్కసు వెళ్లగక్కారు. బంగ్లాదేశ్ ప్రస్తుత సంక్షోభానికి గతంలో జరిగిన పక్షపాతపూరిత ఎన్నికలే కారణమని, తన ప్రభుత్వం మాత్రం స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తుందన్నారు. తన తప్పిదాలు కప్పిపుచ్చుకునేందుకు వైరి పక్షంపై నిందలు మోపుతున్న యూనస్, ఎన్నికల నిర్వహణకు 20 నెలల సుదీర్ఘ సమయం దేనికి తీసుకుంటున్నారన్న ప్రశ్నకు ఏం సమాధానం చెబుతారు? ఎటువంటి పాలనానుభవం లేని ఈ పెద్దమనిషికి కుటిల రాజకీయ పరిజ్ఞానం మాత్రం పుష్కలంగానే ఉన్నట్లు గత పదినెలల ఆయన పాలన చెప్పకనే చెబుతోంది. వెల్లువెత్తిన ప్రజానిరసనల ధాటికి తట్టుకోలేక గత ఏడాది జూన్‌లో అప్పటి ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి పరారై ఇండియాకు వచ్చి తలదాచుకున్న అనంతరం బంగ్లాదేశ్‌లో పరిస్థితులు ఇకనైనా చక్కబడతాయనుకున్న ప్రజాస్వామ్యవాదుల ఆశలను యూనస్ అడియాసలు చేశారనడంలో సందేహం లేదు. హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో బంగ్లా ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. దానికితోడు హసీనాతో తనకున్న పాత వైరాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆమెకు ఆశ్రయం కల్పించిందన్న అక్కసుతో ఇండియాతో తెగతెంపులు చేసుకోవడానికి కూడా సిద్ధపడటం ఆయన దుందుడుకు వైఖరికి నిదర్శనం. స్వతంత్ర బంగ్లాదేశ్ అవతరణలో కీలకపాత్ర పోషించిన అవామీలీగ్ పార్టీది ఏడున్నర దశాబ్దాల ఘన చరిత్ర. షేక్ హసీనాతో వ్యక్తిగత విభేదాల కారణంగా దేశ తాత్కాలిక సారథి యూనస్ ఆ పార్టీపై ఇటీవల ఉగ్రవాద నిరోధక చట్టం కింద నిషేధం విధించడం ప్రజాస్వామికవాదులను ఆశ్చర్యానికి గురిచేసింది. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్‌లో అవామీలీగ్ నేతలపై నడుస్తున్న కేసుల విచారణ పూర్తయ్యేవరకూ నిషేధం కొనసాగుతుందని యూనస్ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో అవామీలీగ్ పోటీ చేసే అవకాశాలు అడుగంటినట్లే. ఎందుకంటే, అప్పటివరకూ విచారణ పూర్తికాకుండా యూనస్ ప్రభుత్వం చేయవలసినదంతా చేస్తుంది. షేక్ హసీనాపై బనాయించిన వందకు పైగా కేసులు ఒక కొలిక్కి రావడానికి ఏళ్లూపూళ్లూ పడుతుందన్న సంగతి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. గత ఏడాది ఆగస్టు 8న బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా పదవీబాధ్యతలు చేపట్టిన యూనస్, అవామీలీగ్ నియంతృత్వ విధానాలనుంచి దేశానికి విముక్తి కల్పించి, దేశాన్ని ప్రజాస్వామిక పంథాలో నడిపిస్తానని శపథం చేశారు. కానీ పదవి చేపట్టి పదినెలలు దాటినా ఇప్పటికీ పాలనపై పట్టు సాధించలేదు సరికదా శాంతిభద్రతల పరిస్థితి సైతం నానాటికీ తీసికట్టు నాగంభొట్లు అన్న చందంగా మారింది. ఆయన పాలనలో విదేశాంగ విధానామూ కప్పదాట్లు తొక్కుతోంది. ఇప్పటివరకూ బంగ్లాదేశ్‌లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఇండియాతో స్నేహపూర్వక సంబంధాలనే కోరుకోగా, అందుకు భిన్నంగా యూనస్ కోరి కయ్యానికి కాలుదువ్వుతున్నారు. ఇండియా సహకారమే లేకపోతే బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ప్రపంచపటంలో స్థానం సంపాదించుకుని ఉండేది కాదన్న ఇంగితం మరచిన బంగ్లా ప్రభుత్వ తాత్కాలిక అధినేత, చైనా, పాకిస్తాన్‌లకు దగ్గరయ్యేందుకు చేస్తున్న ప్రయత్నాలు విస్తుగొలుపుతున్నాయి. అవామీలీగ్‌పై నిషేధం ఉన్న కారణంగా రాబోయే ఎన్నికల్లో పోటీ ప్రధానంగా మాజీ ప్రధాని ఖలీదా జియా నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి), కొత్తగా ఏర్పడిన నేషనల్ సిటిజన్ పార్టీ, జమాత్ ఏ ఇస్లామీల మధ్యే ఉంటుంది. బంగ్లాదేశ్‌లో చోటుచేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో బిఎన్‌పి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇండియాతో దౌత్య, వాణిజ్య బంధాలు అంతంతమాత్రంగానే ఉన్నప్పటికీ, తాజాగా ఆ పార్టీ ఇండియాతో స్నేహసంబంధాలను కోరుకుంటున్నామని ప్రకటించడం ఆహ్వానించదగిన పరిణామం. ఇది ఇండియాకు కూడా కలిసివచ్చేదే. ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం చైనా, పాకిస్తాన్‌లతో అంటకాగేందుకు ఉవ్విళ్లూరుతున్న నేపథ్యంలో బిఎన్‌పికి పరోక్షంగా మద్దతు ప్రకటించడం ఇండియాకు అత్యంత ఆవశ్యకం.